17 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
11 గురువారం, జూలై 2024 పేజీలు: 08

# సివిల్ సప్లైస్‌లో భారీ అక్రమాలు

## గోడౌన్ తనిఖీ చేసిన ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : సివిల్ సప్లాయిస్‌లో భారీగా అక్రమాలు జరుగుతున్నాయని మిల్లర్ల నుంచి సివిల్ సప్లాయిస్ గొడౌన్ కు బియ్యం చేరేటప్పుడు భారీ స్కాం జరుగుతుందని, పులివెందులలోని సివిల్ సప్లై గోడౌను టిడిపి ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి తనిఖీ చేయడం జరిగింది. వాటిలో భాగంగా గోడౌన్ తనిఖీ చేస్తూ ఒక్కొ బస్తాకు 5 కిలోల వరకు వ్యత్యాసం ఉన్నట్లు తెలుస్తుందని, ఈ దోపిడికి సంబంధించి వాస్తవాలు తెలుసుకునేందుకు క్షేత్రస్థాయిలో పర్యటించడం జరుగుతోందని, ఈ పర్యటనల్లో చాలా చోట్ల అక్రమాలు జరుగుతున్నట్లు తెలిసిందని, మిల్లర్ల నుంచి తక్కువ తూకంతో బస్తాలు వస్తే సివిల్ సప్లాయిస్ గోడౌన్ అదికారులు తీసుకొవద్దు అని తెలియజేస్తూ, ఎవరొ అక్రమాలకు పాల్పడితే అదికారులు మీరు ఎందుకు అంటించుకుంటారు, పులివెందులలో 4లో

# విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

**జిల్లా పరిషత్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్**
**బయాలజికల్ సైన్స్ ఉపాధ్యాయుడి పై ఆగ్రహం**
**మధ్యాహ్నం భోజనంలో ఉడకని బంగాళదుంప కూర వడ్డించడం పై కలెక్టర్ ఆగ్రహం**



కాశినాయన మేజర్‌న్యూస్ : పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించి 100 శాతం ఫలితాలను సాధించేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ ఉపాధ్యాయులను ఆదేశించారు. బుధవారం శ్రీ అవధూత కాశినాయన మండలం, నరసాపురంలోని జిల్లా పరిషత్ పాఠశాల, ప్రైమరీ హెల్త్ సెంటర్, తహశీల్దార్ ఆఫీసు, పోలీస్ స్టేషన్లను మండల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా నరసాపురంలోని జిల్లా పరిషత్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పదవ తరగతి విద్యార్థులకు ఉపాధ్యాయుడు బాల ఓబయ్య బోధించే బయాలజికల్ సైన్స్ క్లాస్ లో విద్యార్థుల మధ్యలో కూర్చుని ఆయనబోధించే పాఠ్య బోధనను విన్నారు. ఆ ఉపాధ్యాయుడు సరిగ్గా చెప్పడం లేదని గ్రహించిన కలెక్టర్ విద్యార్థులకు పాఠాలు చెప్పడానికి ముందు పూర్తిగా ప్రిపేర్ అయ్యి రావాలి కదా.. ఇలా చెప్తే విద్యార్థులకు ఏమి అర్థం అవుతుందని సంబంధిత ఉపాధ్యాయుడుపై 8లో

# క్రీడలు ఆత్మ విశ్వాసాన్ని పెంపొందిస్తాయి !

**రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**
**ఘనంగా "2వ హాకీ ఇండియా జూనియర్ మెన్ & ఉమెన్ సౌత్ జోన్ ఛాంపియన్ షిప్-2024" టోర్నమెంట్ ప్రారంభం**
**వారం రోజుల పాటు క్రీడాభిమానులకు కనువిందు చేయనున్న క్రీడా పోటీలు**




పులివెందుల, మేజర్‌న్యూస్: క్రీడలు ఆత్మవిశ్వాసాన్ని పెంచి మంచి ఆరోగ్యాన్ని అందిస్తాయని.. ఆ దిశగా రాష్ట్ర.ప్రభుత్వం క్రీడా రంగాన్ని. ప్రోత్సహిస్తోందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. బుధవారం మధ్యాహ్నం పులివెందుల వైఎస్ఆర్ ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ అథారిటీ స్టేడియంలో.. "2వ హాకీ ఇండియా జూనియర్ మెన్& ఉమెన్ సౌత్ జోన్ ఛాంపియన్ షిప్–2024" క్రీడాపోటీలను రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మంత్రితో పాటు ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ, పులివెందుల నియోజకవర్గ ఇన్‌చార్జి రవీంద్రనాథ్ రెడ్డి (బి.టెక్ రవి)లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని.. మన రాష్ట్రం నుండి ఎంతోమంది విద్యార్థులు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులుగా గుర్తింపు పొందారన్నారు. మన రాష్ట్రంలో ఇతర రాష్ట్రాల కంటే క్రీడాకారులకు అత్యంత ప్రోత్సాహం ఇవ్వడం జరుగుతోందన్నారు. ఈ క్రీడా పోటీలు జిల్లాలోని క్రీడాభిమానులకు, స్థానికులకు వారం రోజుల పాటు.. కనువిందు చేయనున్నాయన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రోత్సాహంతో మునుముందు ఇదే క్రీడా మైదానంలో మరిన్ని జాతీయ స్థాయి క్రీడలు నిర్వహించే అవకాశాలు మెండుగా ఉన్నాయని, జిల్లా స్పోర్ట్స్ అథారిటీకి అన్ని రకాల అవకాశాలు, వసతులు ఉన్నాయన్నారు. ఈ సౌత్ జోన్ క్రీడలు ఇతర రాష్ట్రాల నుండి వచ్చే క్రీడాకారుల మధ్య స్నేహ భావాన్ని, కొత్త పరిచయాలు పెంపొందిస్తాయన్నారు. జాతీయ క్రీడగా హాకీ క్రీడకు కడప జిల్లాలో ఓ ప్రత్యేక స్థానం ఉందని, ఈ నేపథ్యంలో.. హాకీకి అత్యంత ప్రాచుర్యం కల్పిస్తూ... మన రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులను కేటాయించి మంచి ప్రావీణ్యత ఉన్న కోచ్‌లను ఏర్పాటు చేసి. హాకీ అకాడమీని మరింత అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తోందన్నారు. క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు ప్రత్యేక రిజర్వేషన్ కల్పిస్తూ అన్ని ప్రవేశాలు, ఉద్యోగాల కల్పనలో అవకాశాన్ని అందిస్తోందన్నారు. ఈ క్రీడా పోటీలు రాష్ట్ర ప్రభుత్వ నిధులతో కాకుండా హాకీ అసోసియేషన్ తరపున నిర్వహించుకోవడం అభినందనీయం అన్నారు. రాబోయే రోజుల్లో ఇలాంటి క్రీడాపోటీల నిర్వహణను.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. గత ప్రభుత్వాలు క్రీడా రంగం అభివృద్ధి పేరుతో కోట్లాది రూపాయల ప్రజా ధనాన్ని వృధా చేశాయని, ఆ నిధులను 8లో

# చెన్నూరును ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతా

## ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి




చెన్నూరు మేజర్‌న్యూస్ : చెన్నూరును ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతామని కమలాపురం శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిషత్ సభ భవనంలో ఎంపీపీ చీర్ల సురేష్ బాబు అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల సర్వ సభ్య సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని గ్రామాలలో ఉన్న ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికలు చేస్తున్నామని త్రాగునీరు,డ్రైనేజీ రోడ్ల పై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. గ్రామాల్లో పారిశుద్ధం పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. చుక్కల భూముల విషయమై రైతులు తన దృష్టికి తీసుకువచ్చారని వాటిని పరిష్కరించేలా చూడాలని తహసీల్దార్ ను ఆదేశించారు. అలాగే రామనపల్లి విద్యుత్ ఉపకేంద్రం నిర్మాణానికి స్థలం కేటాయించాలన్నారు. రోడ్డు విస్తరణలో ఇళ్ళు కోల్పోయిన వారికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలన్నారు. చెన్నూరులో డ్రైనేజీ,ఇళ్ల పై వెళ్లిన విద్యుత్ వైర్లు మార్చటానికి నివేదికలు తయారు 4లో

# పార్టీలకు అతీతంగా మైదుకూరును అభివృద్ధి చేస్తాం

## ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్



మైదుకూరు, మేజర్‌న్యూస్ : మైదుకూరు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలోని సభాభవనం నందు గురువారం కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఎక్స్ అఫిసియో మెంబర్‌గా విచ్చేశారు. ఆయనకు పట్టణ అధ్యక్షుడు దాసరి బాబు మరియు నాయకులు, కౌన్సిలర్లు ఘనస్వాగతం పలికారు. మున్సిపల్ ఛైర్మన్ మాచునూరు చంద్ర, కమిషనర్ జబ్బార్ మియా పూలబొకెలు అందించి స్వాగతం పలికారు. అనంతరం కౌన్సిల్ సమావేశ మందిరంలో పుట్టా ఎక్స్ అఫిసియో మెంబర్‌గా ప్రమాణ స్వీకారం చేసి సంతకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా నిధులు తెప్పించుకొని డ్రైనేజి వ్యవస్థ, తాగునీటి సమస్యలు ఉన్నాయని మైదుకూరు ప్రజలు, మిమ్మల్ని ఎమ్మెగా అత్యధిక మెజార్టీతో గెలిపించారని ప్రజలకు న్యాయం చేయాలని పనుల విషయంలో నాణ్యతతో పనులు చేయాలని ఈ సందర్భంగా విన్నవించారు.

# ఉచిత ఇసుక అంతా బూటకం

## ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ కూటమి ప్రభుత్వం చెబుతోన్న ఉచిత ఇసుక విధానం అనేది పచ్చి అబద్ధమని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి అన్నారు. ఉచి తం పేరుతో ఇసుక దోపిడీ కి చంద్రబాబు తెరలేపారని ఆరోపించారు. ఆయన మాట్లాడుతూ ఓవైపు ఫ్రీ అంటూనే రీచ్‌లలో రేట్ల తో కూడిన పెక్సీలు ఏర్పాటు చేశారని చెప్పారు. ఎన్నికల ముందు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలకు సీఎం చంద్ర బాబు తూట్లు పొడుస్తున్నారని మండిపడ్డారు. వైయస్ జగన్ హాయాం లో ఇసుక మీద ఖజానాకు ఏడాదికి రూ.750 కోట్ల ఆదాయం వచ్చేదని గుర్తు చేశారు.ఇప్పుడు ఆ డబ్బంతా టిడిపి నేతల జేబుల్లోకి వెళ్తోందని విమర్శించారు. ఎక్కడికక్కడ పత్రికల్లో ప్రకటనలు ఇచ్చి పారదర్శకంగా వైఎస్సార్ సిపి ప్రభుత్వం ఇసుక అందజేసిందని తెలిపారు. వైయస్సార్ సీపీ ప్రభుత్వం దిగి పోయే నాటికి అందుబాటులో 80 లక్షల టన్నుల ఇసుక నిల్వ ఉందని, ఇప్పుడు 45లక్షల టన్నులే ఉందని చంద్ర బాబు అంటున్నారని..35 లక్షల టన్నుల ఇసుక ఏమైందని ప్రశ్నిం చారు. ఈ ఇసుకను టిడీపీ నేతలు కొట్టేశారని ఆరోపించారు. రూపాయి కూడా ప్రజల దగ్గర నుంచి వసూలు చేయకూడదని వ్యాఖ్యానించారు.

# ఇసుక స్టాక్ పాయింట్లు పెంచి నిర్మాణ రంగాన్ని ఆదుకోవాలి

## బిజెపి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్





అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ ఇసుక స్టాక్ పాయింట్లు పెంచి గత ఐదేళ్లుగా కుదేలైన నిర్మాణ రంగాన్ని ఆదుకోవాలని బిజెపి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ అన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన రాయచోటిలోని కలెక్టర్ కార్యాలయంలో నూతనంగా భాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ కు శుభాకాంక్షలు తెలిపి వారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సాయి లోకేష్ మాట్లాడుతూ వ్యవసాయ రంగం తరువాత భవన నిర్మాణ రంగం రాష్ట్రంలో రెండవ అతిపెద్ద రంగం. వైసీపీ అడ్డగోలు విధానాల వలన సామాన్యులకు ఇసుక అందక గత ఐదేళ్లలో నిర్మాణరంగం అతలాకుతలమై భవన నిర్మాణ కార్మికులు, ఎలక్ట్రీషియన్లు, ప్లంబర్లు తో పాటు సామాన్య ప్రజలు రోడ్డున పడ్డారని అన్నారు. నేడు ఎన్డీఏ కూటమిలో రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక విధానం అమలు చేసినప్పటికీ గత ఐదేళ్లలో వైకాపా అందిన కాడికి ఇసుక తోడేయడం వలన ఇసుక స్టాక్ పాయింట్లు లలో లభ్యం కావడం లేదని అన్నారు. ప్రస్తుతం రాజంపేట, రైల్వే కోడూరులలో మందరం, మంగంపేట స్టాక్ పాయింట్లు లలోనే ఇసుకకు అనుమతి ఇవ్వడంతో వినియోగదారులకు ఇసుక లభ్యం కావడం లేదని తెలిపారు. అత్యవసరమైన వినియోగదారులు మూడు రెట్లు పైకం ఖర్చు చేసుకొని ఇసుక కొనుగోలు చేయాల్సి వస్తోందని భవన నిర్మాణ కార్మికులు, తాపీ మేస్త్రీలు తమ దృష్టికి తీసుకురావడంతో జిల్లా కలెక్టర్ ను కలిసి సమస్యను వివరించడం జరిగిందని తెలిపారు. సమస్యకు ప్రత్యామ్నాయంగా గతంలో ఉన్నటువంటి బెస్తపల్లె ఇసుక రీచ్ ను పునరుద్ధరణ చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు సాయి లోకేష్ తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రాజు, నిర్మల్ కుమార్, హరిబాబు, శ్రీనివాసులు రెడ్డి, కృష్ణ యాదవ్, షబ్బీర్ అహ్మద్, సుబ్బారాయుడు, కృష్ణయ్య, మాధవయ్య, కుమార్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించండి

## – వైద్యులకు ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆదేశం



మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లి జిల్లా ఆసుపత్రిని బుధ వారం ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆకస్మికంగా తనిఖీ చేశారు. వార్డు లలో పర్యటించి రోగులకు అందు తున్న వైద్య సేవలను వారినే అడిగి తెలుసు కొన్నారు. ఆసుపత్రి ప్రాంగణంలో క్షేత్రస్థాయిలో పర్యటించి స్థానిక వసతులను సమస్యలను నేరు గా పరిశీలించారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలను, రోగులకు అందుతున్న వైద్య సేవలను గురించి సూపరిం టెండెంట్‌ను వైద్యులను అడిగి వివరాలు ఆరా తీశారు.వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేదరోగులకు మెరుగైన వైద్యం అందించి ఆరోగ్యంగా వారిని ఇంటికి పంపాలన్నారు. ఆరోగ్య కరమైన వాతావరణం నెలకొల్పాలని ఆదేశించారు. పరిసరాల పరిశు భ్రతకు, వార్డులో పరిశుభ్రతకు అత్యంత ప్రాదాన్యత నివ్వాలన్నారు. సాధ్యమై నంత వరకు స్థానికంగానే వైద్యం అందించాలని, రెఫరల్ కేసులను తగ్గించా లన్నారు. ఆసుపత్రిలో మందులు వైద్య పరికరాలు వైద్యసేవలపైన డాక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి జిల్లా ఆసుపత్రి సూప రింటెండెంట్ వైద్యులు సిబ్బంది స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు రోగు లు పాల్గొన్నారు. అంతకుముందు ఎమ్మెల్యే స్వగృహం నందు ప్రజా సమస్యల పైన మదనపల్లి శాసనసభ్యులు షాజహాన్ బాషాను ప్రజలు నేరుగా కలుసు కొని తమ సమస్యలు విన్నవించి అర్జీలు అందజేశారు. ప్రజలు అందించిన అర్జీలపై ఆయా శాఖల అధికారులతో మాట్లాడి వెంటనే వాటిని పరిష్కరిం చాలని ఆదేశించారు.

# కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి: సిఐటీయు



జమ్మలమడుగు మేజర్ న్యూస్ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దుచేసి, కార్మి క హక్కులను కాలరాయ డానికి ప్రయత్నం చేస్తున్న బీజేపీ ప్రభుత్వా నికి నిరసనగా ఆల్ ఇండియా పిలుపులో భాగంగా జమ్మల మడుగులోని ఆర్డీవో కార్యాలయం ఎదుట సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడమైనది. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు దాసరి విజయ్ జి ఏసుదాసు స్థానిక ఆర్డిఓ ఏ శ్రీనివాస్ రావుకు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ కేంద్రం ప్రభుత్వ సంస్థ లను అమ్మేయడమే ప్రధానమైన లక్ష్యంగా పనిచేస్తుందని విమర్శించారు. ఎల్ఐసి, బిఎస్ఎన్ఎల్, పోస్టల్, డిఫెన్స్, రైల్వే ఇలా ప్రభుత్వ రంగ సంస్థలన్నీటిని ప్రైవేటీకరించడం దుర్మార్గమని తెలిపారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి స్కీంవర్కలను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలకు, ఆశాలకు, మున్సి పల్ కాంట్రాక్టు, అప్కాస్ ఉద్యోగులకు జీతం పెంచుతామని ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయ కులు ఆదాము, దివాకర్, శేఖర్, శివ, దస్తగిరి రమేషు, విజయ్, నన్నే, నరసింహా, మనీ, సుబ్బయ్య, చెన్నయ్య, మారి, మున్న, వినయ్ పాల్గొన్నారు.

# దోమల నివారణకు ప్రత్యేక చర్యలు



వేంపల్లె మేజర్ న్యూస్: స్థానిక ఏపి మైనారిటీ గురుకుల పాఠశా లలో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. బుధవారం మలేరియా సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య ఆధ్వర్యంలో పాఠశాల నందు ఆల్ఫాసైపర్ మిత్రిన్‌ను పిచికారి చేశారు. సిద్దయ్య మాట్లాడుతూ పాఠశాలలు పునః ప్రారంభం సందర్భంగా జిల్లా మలేరియా అధికారిణి మనోరమ ఆదేశాల మేరకు ముం దస్తు జాగ్రత్త చర్యలు చేపట్టామన్నారు. ప్రస్తుతం సిజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి, ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఆల్ఫాసై పర్ మిత్రిన్ 10 నుంచి 12 వారాల వరకు దాని పని సామర్థ్యం కలిగింటుం దన్నారు. పిచికారి చేసిన ప్రదేశంలో దోమ వాళితే నిమిషాల్లో చనిపోతుంద న్నారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త నాగస్వర్ణ, ఏఎన్ఎం అరుణ, ఆశా కార్యకర్త రాజేశ్వరి పాల్గొన్నారు.

# శ్రీ కోదండ రామస్వామి హుండీ లెక్కింపు



ఒంటిమిట్ట మేజర్ న్యూస్ : ఆంధ్ర భద్రాచలం ఏకశిలా నగరం ఒంటిమిట్ట శ్రీ కోదండ రామ స్వామి ఆలయంలో టీటీడీ పర్య వేక్షణలో ఆలయ సిబ్బంది బుధ వారం హుండీ లెక్కింపు కార్య క్ర మం చేపట్టారు. స్వామివారి హుం డీ సిబ్బంది లెక్కించగా 4,06,902 రూపాయలు మొత్తం భక్తుల నుంచి స్వామివారికి కానుకల ద్వారా అందిందని పర్యవేక్షకులు స్పష్టం చేశారు. జూన్ మాసం 18వ తేదీ నుంచి జూలై మాసం 10వ తేదీ వరకు భక్తుల నుంచి కానుకల ద్వారా సంపద స్వామివారికి లభ్యమైందని తెలియజేయడం జరిగింది. భక్తుల నుంచి వచ్చిన సంపదను స్వామి వారి పేరుతో బ్యాంకులో జమ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమం ఆలయ సెక్యూరిటీ పర్యవేక్షణలో జరిగింది.

# ఐటిఐ కాలేజ్‌లో జాబ్ మేళా



జమ్మలమడుగు రూరల్ మేజర్ న్యూస్: జమ్మలమడుగులోని ఐటిఐ కాలేజ్‌లో బుధవారం జాబ్ మేళా ప్రిన్సిపాల్ నవరూపకుమార్ ఆధ్వ ర్యంలో నిర్వహించారు. జాబ్ మేళాకు వివిధ ఎంన్‌సి కంపెనీలు అమర్ రాజా బ్యాట రీస్, గ్రీన్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్, హోల్టిక్స్ అండ్ టెక్నాలజీస్, హెూలాండ్ ట్రాక్టర్ కంపెనీలకు మొత్తం 300 మంది అభ్యర్థులు హాజరైనట్లు ప్రిన్సిపల్ తెలిపారు. పాల్గొన్న వారిలో 180 మంది అభ్యర్థులు వివిధ కంపెనీలకు కలెక్ట్ అయ్యారని తెలిపారు. నవరూప్ కుమార్ మాట్లాడుతూ జాబ్ మేళాను విద్యార్థులందరూ సద్విని యోగం చేసుకోవడం అనందంగా ఉందన్నారు.

# 12న ఎంపీ సియం రమేష్ జిల్లా పర్యటన



కడప మేజర్‌న్యూస్ : ఈ నెల 12వ తేదీన కడప జిల్లాలో అనకా పల్లి ఎంపీ సీఎం రమేష్ నాయుడు పర్యటిస్తున్నట్లు బిజెపి జిల్లా అధ్య క్షుడు వంగల శశిభూషణ్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంపీ సీఎం రమేష్ నాయుడు జిల్లా పర్యటనలో భాగంగా 12వ తేదీ కడప ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారని, 9.45 గంటలకు పెద్దదర్గా, 10.15 గంటలకు దేవుని కడప, 11 గంటలకు చెన్నూరు, 11.15 గంటలకు ఖాజీపేట, 11.45 గంటలకు మైదుకూరు, 12.30 గంటలకు ప్రొద్దుటూరు గుండా స్వగ్రామమైన పోట్లదుర్తికి చేరుకుం టారని తెలిపారు. ఆయన పర్యటనకు జిల్లాలోని బిజెపి నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు బత్తల పవన్ కుమార్, బొమ్మన విజయ్ రామకృష్ణారెడ్డి, కళ్యాణ్ లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ శివశంకర్‌ను కలిసిన ఆర్టీసిఎస్ ప్రతినిధులు



కడప కల్చరల్ మేజర్ న్యూస్: రాయలసీమ టూరిజం అండ్ కల్చరల్ సొసైటీ ప్రతినిధులు మంగళవారం జిల్లా కలెక్టర్ లోతేటి శివ శంకర్ ను ఆయన చాంబర్లో కలిశారు. ఈ సందర్భంగా ఆయన సంస్థ ప్రతినిధులను ఆప్యాయంగా ఆదరించారు. తమ సంస్థ రూపొం దించిన పర్యాటక అభివృద్ధి ప్రచార బ్రోచర్లు, ఫోల్డర్లు, పుస్తకాలను సభ్యులు కలెక్టర్ కు అందజేశారు. ఆయన వాటిని పరిశీలించి జిల్లా పర్యాటకంపై ప్రత్యేకంగా పుస్తకాలు ప్రచురించి అభివృద్ధి కోసం పాటుపడుతున్నందుకు సంస్థ ప్యాటర్న్ పద్మప్రియ చంద్రా రెడ్డి, సభ్యులు కల్లూరు బాల యల్లా రెడ్డి, ప్రధాన కార్యదర్శి కొండూరు జనార్ధన రాజులను అభినందించా రు. సంస్థ నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాల వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. నృత్యం, నాటకం, తదితర అంశాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ఆయన ప్రోత్సాహం తో, ఆదరించిన విధానంతో తమలో కొత్త ఉత్సాహం కలిగిందని సంస్థ ప్రతినిధులు తెలిపారు

# హెల్మెట్ ధరించండి ప్రమాదాలను నివారించండి




కడప లీగల్ మేజర్ న్యూస్: రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ అమరావతి వారి సూచనల మేరకు, గౌరవ అధ్యక్షులు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. శ్రీదేవి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారి ఆదేశానుసారంగా అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి కె. ప్రత్యూష కుమారి న్యాయవాదులకు, క్లర్క్ లకు, న్యాయశాఖ ఉద్యోగులకు "ద్విచక్ర వాహనాలు పిలియన్ డ్రైవర్ల వినియోగదారులు అవగాహన కల్పించారు రక్షిత తలపాగా (హెల్మెట్) ఉపయోగించడంపై హైకోర్టు ఆదేశాలు జారీ అంశాల అవగాహన కొరకు కడప కోర్టు నందు గల న్యాయ సేవా సదన్ నందు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ హెల్మెట్ ధరించండి - సురక్షితంగా గమ్యాన్ని చేరండి, హెల్మెట్ ధరించండి ప్రమాదాలను నివారించాలని సూచించారు హెల్మెట్ ను నిర్లక్ష్యం చేయ వద్దన్నారు మీకోసం నిరీక్షిస్తున్న వారికోసం, ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని పేర్కొన్నారు వాహనదారుడు తమ ప్రాణాలనే కాకుండా కుటుంబ సంక్షేమాన్ని గుర్తించుకోవాలని హితవు పలికారు వాహనదారుడు రోడ్డు భద్రత నియమాలను పాటించాలని , రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా హెల్మెట్ ధరించడం ద్విచక్ర వాహనదారులకు క్షేమమని తెలిపారు ముఖ్యంగా యువత ద్విచక్ర వాహనం అతివేగంగా నడపడం హెల్మెట్ ధరించకపోవడం వలన ప్రమాదాలు జరిగి మరణించడం జరుగుతుందని తెలిపారు, కుటుంబ యజమాని యువత ముఖ్యంగా విద్యార్థులు రోడ్డు ప్రమాదంలో మరణిస్తే ఆ కుటుంబానికి తీరని నష్టం జరుగుతుందని దీనిని దృష్టిలో పెట్టుకొని ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ ప్రయాణం కొనసాగించాలని అతివేగం ప్రాణానికి ముప్పు అని గ్రహించి గమ్యాన్ని చేరుకోవాలని తెలిపారు, సెక్షన్ 124 మోటార్ వెహికల్ ఆక్సిడెంట్ చట్టము, సెక్షన్ 304, 183, 184, రూల్ 167 ప్రకారం రోడ్డు భద్రతకు సంబంధించి ఎలక్ట్రానిక్ పరికరాలైన స్పీడ్ కెమెరా, క్లోజ్డ్ సర్క్యూట్, టెలివిజన్ కెమెరా, స్పీడ్ గన్, బాడీ వేరిబుల్ కెమెరా, తదితర టెక్నాలజీ పరికరాలను రాష్ట్ర ప్రభుత్వం రోడ్డు భద్రతకు వాడుతున్నట్లు తెలిపారు, హెల్మెట్ వాడకపోవడం చట్టరీత్యా నేరము, మనల్ని మన కుటుంబాన్ని రక్షించుకోవాలి అంటే తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ హెల్మెట్ వాడాలి, మనము హెల్మెట్ వాడి నలుగురికి ఆదర్శంగా ఉండాలి, ఐ ఎస్ ఐ మార్క్ గల నాణ్యమైన హెల్మెట్లను వాడాలి, హెల్మెట్ ధరించడం పై అవగాహన పెంచుకోవాలి. ఈ కార్యక్రమంలో కడప కోర్టు బార్ ప్రెసిడెంట్ జి.గుర్రప్ప, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, న్యాయవాదుల క్లర్కులు, న్యాయశాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఆత్మస్తుతి పరనిందలతో కూడిన శ్వేత పత్రం

### డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



వేంపల్లె మేజర్ న్యూస్: ముఖ్య మంత్రి చంద్రబాబు విద్యుత్ రంగంపై విడుదల చేసిన శ్వేత పత్రం ఆత్మస్తుతి - పరనిందలతో కూడి ఉందని, ఎలాంటి స్పష్టత లేదని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. బుధవారం ఆయన వేంపల్లె విలేకరులతో మాట్లాడుతూ గతంలో చంద్రబాబు ప్రభుత్వం చేసిన ఘన కార్యాలయాలను, జగన్ ప్రభుత్వం చేసిన విధ్వంసాన్ని చెప్పింది తప్ప, భవిష్యత్తులో చేయబోయే వాటిపై స్పష్టత లేదన్నారు. గత 2019 ఎన్నికల మేనిఫెస్టోలో జగన్విద్యుత్ ఛార్జీలు పెంచమని హామీ ఇచ్చారు. కానీ ఐదేళ్లలో 8 సార్లు కరెంటు ఛార్జీలు పెంచారన్నారు. 2024 ఎన్నికల్లో జగన్ పార్టీ ఓడిపోవడానికి విద్యుత్ఛార్జీల పెంపు ప్రధాన కారణమని తులసి రెడ్డి అన్నారు. 2024 ఎన్నికల సందర్భంగా విద్యుత్ ఛార్జీలు పెంచం, వ్యవసాయ మోటార్లకు మీటర్లు ఉపసంహరించుకోంటామని కూటమి నాయకులు చెప్పిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. శ్వేతపత్రంలో ఈ విషయంపై స్పష్టత లేదన్నారు. విద్యుత్ చార్జీలు పెంచుతారా? అలాగే ఉంచుతారా? లేక తగ్గిస్తారా? దీనిపై స్పష్టత ఇవ్వాలని తులసిరెడ్డి ప్రశ్నించారు.

# పార్టీలకు అతీతంగా మైదుకూరును అభివృద్ధి చేస్తాం

మొదటి పేజీ తరువాయి



మొదటగా కౌన్సిలర్ వెంకటసుబ్బయ్య మా వార్డులో అనేక సమస్యలు ఉన్నప్పటికి కేవలం 30 లక్షలతో మాత్రమే పనులు చేస్తున్నట్లు అజెండాలో ఉండగా మిగతా వార్డులకు కోట్ల రూపాయలు ఎలా ఖచ్చు చేస్తున్నారని నిలదీశారు. ఎమ్మెల్యే జోక్యం చేసుకొని గతంలో కాకుండా ప్రస్తుతం ఆమొత్తాన్ని ఖర్చు చేయించి కావాల్సిన వాటిని ఎ.ఇ.కి చూపించి పరిష్కరించుకోవాల్సిందిగా సూచించారు. మైదుకూరులో ప్రస్తుతం బద్వేలు రోడ్డుకు సంతను తిరిగి యధాస్థానంలో నంద్యాల రోడ్డు కు మారుస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చిరు. ప్రస్తుతం సంత కొనసాగిస్తున్న స్థలంలో ప్రభుత్వ గోదాములు నిర్మించి రైతులకు అందుబాటులో ఉంచుతామన్నారు. కౌన్సిలర్ సుమంత్ కడప రోడ్డులో ఆర్టీసి బస్టాండు ఆవరణంలో ఉన్న పెట్రోలు బంకు వంక విస్తీరణం 2 సెంట్ల స్థలాన్ని ఆక్రమించారని వర్షం వస్తే నీరు పొంగి పొర్లి ఆ ప్రాంతమంతా బురదమయమవుతుందని పరిశీలించాలని కోరారు. కౌన్సిలర్ షరీఫ్ కలుగజేసుకొని ఈ ఆక్రమంతా అక్కడ మాత్రమే కాదని మైదుకూరు ఎర్ర చెరువు నుండి గద్దమాలవాడ వరకు సర్వే చేయిస్తే ఆక్రమ స్థలాలు బయటకు వస్తాయని ఎమ్మెల్యే చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులపై అధికారులతో సమీక్ష



ములకలచెరువు, మేజర్న్యూస్: ములకలచెరువు ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం జిల్లా కలెక్టర్ శ్రీధర్ ఆదేశాల మేరకు ఉపాధి హామీ అధికారులతో సమీక్ష సమావేశం ఎంపీడీవో పోలప్ప నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో భాగంగా రైతులకు పండ్లతోటల పెంపకంపై దృష్టి సారించేలా ఉపాధి హామీ సిబ్బంది అవగాహన కల్పించాలని ఎంపీడీవో పోలప్ప సూచించారు.పండ్ల తోటలతో పాటు వ్యాపార పంటలైన పూల తోటలు, మునగ తోటలు, సిరికల్చర్ పంటల కు ప్రాధాన్యత నివ్వాలన్నారు. అదే విధంగా రైతులకు పాడి పరిశ్రమ అభివృద్ధికి పశుగ్రాసం పెంచు కోవడం, షెడ్ల నిర్మాణం,పొలం గట్లపై మొక్కల పెంపకం చేపట్టుకోవచ్చున్నారు. పురాతన బావులు కూడికతీత, ఓపెన్ వెల్స్ నిర్మాణం, రింగ్ బండ్, ఒంద్రు మట్టి తరలించుట, మట్టి గెనాలు నిర్మాణాలతోపాటు డ్రిప్పు సౌకర్యం సద్వినియోగం చేసుకోవాలన్నారు. నేటి నుండే ఉపాధి హామీ ఏపీవో నారాయణస్వామి, జె ఈ నాగరాజు మరియు టెక్నికల్ అసిస్టెంట్లు సహకారంతో క్షేత్ర సహాయకులు కార్యరంగంలోకి దిగి పై కనపర్చిన ప్రతి కార్యక్రమాన్ని రైతులకు, ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి వారు ముందుకు వచ్చేలా ఉత్తేజపరచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ రమేష్ నాయక్, చక్రవర్తి, సుజాత, చిన్నప్ప మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# చెన్నూరును ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతా

మొదటి పేజీ తరువాయి



చేయాలన్నారు.రైతులను ఇబ్బంది పెట్టకుండా రైతుల సమస్యలను సకాలంలో పరిష్కరించాలని.మట్టి నమూనాలు చేపట్టాలన్నారు.హార్టికల్చర్ సాగు పై గ్రామాల్లో రైతులకు అవగాహనా కల్పించాలని సూచించారు. ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా అని (అర్ఈపీఎల్)టోల్ అధికారుల పై ఆగ్రహం వ్యక్తం చేశారు. త్వరగా డ్రైనేజీ,అప్రోచ్ రోడ్డు, బస్టాండ్ నిర్మాణ పనులు మొదలుపెట్టాలని లేకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.హజ్ హౌస్ ను వాడుకలోకి తీసుకువస్తామన్నారు.మండల అభివృద్ధికి అందరూ సహకరించాలన్నారు.అనంతరం ఎంపిటిసిలు, సర్పంచులు, వైద్యాధికారులు సిబ్బంది ఎమ్మెల్యేను శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్,మండలం అధ్యక్షులు విజయభాస్కర్ రెడ్డి,వైస్ ఎంపీపీ అర్ఎస్అర్ (చిన్నా),ఎంపిడిఓ సుబ్రహ్మణ్యం శర్మ,తహసీల్దార్ ప్రకాష్ బాబు, అన్ని శాఖల అధికారులు,ఎంపిటిసిలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ సప్లైస్‌లో భారీ అక్రమాలు

మొదటి పేజీ తరువాయి



భారీ స్కీల్ డెవలప్మెంట్ భవనాలు నిర్మించారు. కానీ వాటిని వినియోగించుకొలేకపొయారు. తప్పక వాటిని వాడుకుని శిక్షణా నైపుణ్యానాన్ని అభివృద్ది చేస్తాం అని ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై గోడౌన్ సిబ్బంది టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కౌలు గుర్తింపు కార్డు తప్పనిసరి తీసుకోవాలి



వేంపల్లె మేజర్న్యూస్: ఖరీఫ్ పంట సాగుకు సంబంధించి కౌలు రైతులు తమ గుర్తింపు (సిసిఆర్సీ)కార్డును తప్పనిసరిగా తీసుకోవాలని తహసీల్దార్ వెంకటేష్, వ్యవసాయ అధికారి రాజేంద్ర ప్రసాద్ సూచించారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో వారు రైతు సేవా కేంద్రాలు, రెవెన్యూ సిబ్బంది, రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గుర్తింపు కార్డులు తీసుకున్న వారికి మాత్రమే పట్టాదారులతో సమానంగా ఈ ఏడాది నుంచి కౌలు రైతులకు పంట నమోదు చేసేందుకు వీలు ఉంటుందన్నారు. అలాగే ప్రభుత్వం ద్వారా వచ్చే నష్ట పరిహారం, అన్నదాత సుఖీభవ, పిఎం ఫసల్ భీమా తదితర పథకాలు పొందేందుకు అర్హులవుతారన్నారు. కౌలు రైతులు తమ గుర్తింపు కార్డు కోసం విఆర్ఓ, రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీటి శివలక్ష్మీ, విఆర్ఓలు, రైతు సేవా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# సృజనశీలి 'కేతు విశ్వనాథ రెడ్డి'

## సహాయ సంచాలకులు భూత పురి, సిహెచ్ శివారెడ్డి



కడప కల్చరల్ మేజర్ న్యూస్: యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి. బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం బుధవారం సి.కె.సంపత్ కుమార్ పఠన మందిరంలో ప్రసిద్ధ కథారచయిత ఆచార్య కేతు విశ్వనాథరెడ్డి 86వ జయంతిని నిర్వహించింది. ఈ సందర్భంగా సి.పి.బ్రౌన్ భాషా కేంద్రం ఉద్యోగులు, పాఠకులు కలసి ఆచార్య కేతు విశ్వనాథ రెడ్డి చిత్రపటానికి పూల మాల సమర్పించి నివాళులు అర్పించారు. తదనంతరం ఆ కేంద్రం సహాయ పరిశోధకులు డా.భూతపురి గోపాలకృష్ణ శాస్త్రి మాట్లాడుతూ రాయలసీమ ప్రజల జీవితానికి చిత్రిక పట్టిన రచయిత ఆచార్య కేతు విశ్వనాథరెడ్డి అని అన్నారు. మరో సహాయ పరిశోధ కులు డా చింతకుంట శివారెడ్డి మాట్లాడు తూ విశ్వనాథరెడ్డి తాను పుట్టిన నేల, పెరిగిన సమాజం ఈ రెండిరటిని ప్రధాన వస్తువుగా చేసుకొని అద్భుతమైన కథలను రాశారని, కడపజిల్లాలో ఉన్న సామాన్యుల జీవితాల్లో సంభ వించే అన్నికోణాలను తనద్కెన మార్క్సిస్టు దృక్ప థంతో ఆవిష్కరించారన్నారు. గ్రంథాలయ సహాయకులు ఎన్.రమేశ్ రావు, జి.హరి భూషణ రావు మాట్లాడుతూ ఆచార్య కేతు విశ్వనాథరెడ్డి సి.పి. బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రానికి సలహామండలి సభ్యులుగా చేసిన ఆలోచనలు, అందించిన సూచనలు, సలహాలు సంస్థ అభివృద్ధికి దోహదపడ్డాయన్నారు రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రసిద్ధి కలిగిన గొప్ప కథారచయిత కేతు విశ్వ నాథరెడ్డి అని, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం, వైయస్సార్ జీవన సాఫల్య పురస్కారం వంటి పురస్కారాలెన్నో పొందారన్నారు. కార్యక్రమంలో సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం జూనియర్ అసిస్టెంట్లు ఆర్.వెంకట రమణ, ఎం.మౌనిక, సిబ్బంది పి.అరుణ కుమారి, పి.సుమతి, శ్రీనివాసులు, పాఠకులు జె.సుబ్బారెడ్డి, ఆర్.లోకేశ్వర్, పి.అశోక్‌రాజు, జి.సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

# అమాంతం పెరుగుతున్న ముడి సిల్క్ ధరలు

**ఉపాధి లేక వీధిన పడుతున్న నేతన్న కుటుంబాలు**

**అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకొంటున్న కార్మికులు**



మదనపల్లె, మేజర్ న్యూస్: రోజురోజుకి పెరుగుతున్న ముడి సిల్క్ ధరలతో నేతన్న బ్రతుకులు గాలిలో దీపంలా మారాయి. దీంతో ఉపాధి లేక నేతన్న కుటుంబాలు వీధిన పడుతున్నాయి.ఓ వైపు నేసిన చీరలకు గిట్టుబాటు లేని ధరలతో చేసిన అప్పులు సకాలంలో తీర్చలేక నేత కార్మికులు ఆత్మ హత్యలు చేసుకొంటున్న సంఘటనలు తరచుగా చోటుచేసుకొంటున్నాయి.ఈ నేపథ్యంలో రాష్ట్రం మరియు కేంద్రంలో అధికారంలోకి వచ్చిన ఎన్డిఏ కూటమి ప్రభుత్వాలు నేతన్న ను కష్టాల నుంచి గట్టెక్కిస్తాయని కొండంత ఆశతో చేనేత కార్మికులు ఎదురుచూస్తున్న పరిస్థితులు దర్శన మిస్తున్నాయి.కాగా ముడి,సిల్క్ ధరలు పెరగడంతో చేనేత మగ్గాలు నిలచిపోవడంతో నేతన్న బ్రతుకు గాలిలో దీపం అనే చందంగా మారింది.సిల్క్ రేట్లు పెరిగినందున సొంత మగ్గాలు వేసుకొన్నవారు,నేసిన వస్త్రాలు,చీరలకు గిట్టుబాటు ధర లేక అప్పుల ఉబిలో చిక్కుకొని విల విల లాడుతున్నారని ఆవేదన వ్యక్తం అవుతోంది.కరోనాతో నేతన్న కష్టాలు పతాక చేరుకోగా అప్పటి నుండి నేత కార్మికులు, యజమానులు ఇబ్బంది పడుతున్నారు.ఒక్క మదనపల్లి పట్టణంలోనే నీరుగుట్టువారి పల్లి సిల్క్ సిటీ గా పేరుగడించి,పట్టు చీరలు నేయడం ద్వారా వేలాది మందికి ఉపాధిని అందిస్తూ వస్తోంది.అయితే మారిన పరిస్థితుల దృష్ట్యా సంక్షోభంలో చిక్కుకుని,ఉపాధి అవకాశాలు అటకెక్కాయని ఆందోళన వ్యక్తం అవుతోంది.నేతన్నలు జీవన భృతి కోసం చేసిన అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకొంటున్నారని చేనేత కార్మికులు,చేనేత రంగం నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గతంలో ఒక కేజీ సిల్క్ ధర 3వేల రూపాయిలు ఉంటే, ప్రస్తుత ధర దానికంటే రెండు,మూడు రెట్లు పెరిగినదన్నారు.అ ధరకు సిల్క్ తెచ్చి చీరలు నేసినా,కూలి కూడా గిట్టుబాటు కావడం లేదని నేత కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు.కావున రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు పెరిగిన సిల్క్ ధరలు అదుపు చేయడం పై దృష్టి సారించి,చేనేత కార్మికులందరికి న్యాయం చేయాలని కోరారు.ఈ నేపథ్యంలో పెరిగిన ముడి పట్టు, పట్టు దారము, నూలు ధరలు నియంత్రించి ప్రభుత్వమే 50 శాతం సబ్సిడీతో గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా సరఫరా చేసి చేనేత రంగాన్ని ఆదుకోవాలని కోరుతున్నారు.ఆత్మహత్యలు చేసుకున్న చేనేత కుటుంబాలకి వేంటనే 15 లక్షలు ఎక్స్ గ్రేషియా చెల్లించాని,జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం చేనేత కార్మికులకు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.ప్రతి నియోజక వర్గంలోను చేనేత బజార్లు ఏర్పాటు చేసి,మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు.

# శిథిలావస్థలో వ్యవసాయ శాఖ ఏడి కార్యాలయం

## నూతన బిల్డింగ్ కోసం అధికారులు ఎదురుచూపులు





కడప అగ్రికల్చర్ మేజర్ న్యూస్. కడప డివిజన్ వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఏడి కార్యాలయం నేడు శిథిలావస్థకు చేరడంతో ఉద్యోగులు ఆఫీసు పని మీద వస్తున్న రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. బిల్డింగ్ పడిపోతుందని భయంతో కడప ఏవో ఆఫీసులో గత ఐదు సంవత్సరాలుగా సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. ఈ డివిజన్ ఆఫీసుకు కడప సికేదిన్నె చెన్నూరు పెండ్లి మరి కాజీపేట ఒంటిమిట్ట 6 మండలాలకు సంబంధించిన ఈ ఆఫీసు మరమ్మత్తులు చేయడానికి కూడా నిధులు లేకపోవడంతో బిల్డింగ్ పాడుబడిపోయింది. ఈ బిల్డింగ్ బుగ్గ వంకకు దగ్గరగా ఉండడంతో వంకకు వరదలు వచ్చినప్పుడు బిల్డింగ్ లోనికి వరద నీరు చరడంతో ఆఫీసు ఫైల్ అన్ని తడిచిపోవడం జరుగుతుంది.ఈ డివిజన్ పరిధిలో ఉన్న ఆరు మండలాల వ్యవసాయ శాఖ అధికారులు సిబ్బంది ప్రతినెలా సమీక్షలు, సమావేశాలు పెట్టుకోవాలంటే చెట్ల క్రింద సమావేశాలు నిర్వహించాల్సి వస్తుంది. నూతన బిల్డింగ్ కోసం ఆరు మండలాల ఏవోలు సిబ్బంది తమ అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఏమాత్రం ప్రయోజనం లేదని మండల వ్యవసాయ శాఖ అధికారులు వాపోతున్నారు. జిల్లా వాసి గతంలో ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి అయిన తర్వాత నూతన బిల్డింగ్ కోసం ప్రతిపాదనలు పంపిన ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందని కాగితాలకే ప్రతిపాదనలు పరిమితం చేశారని విమర్శలు గుప్పుమంటున్నాయి. పర్యటనల నిమిత్తం రెండు జీపులు యంత్ర సామాగ్రి మూలన పడిపోవడంతో జీపులు అమ్మి వేలం వేయకుండా అధికారులు అలాగే వదిలేశారు. ప్రస్తుత ప్రభుత్వం నూతన బిల్డింగ్ మంజూరు చేయాలని వేడుకుంటున్నారు. లిఇన్చార్జి ఏడి సురేష్ కుమార్ రెడ్డిలి మాట్లాడుతూ గతంలో ఇక్కడ ఏడిగా పని చేసిన వారు ఈ నూతన బిల్డింగ్ కోసం 80 లక్షలతో ప్రతిపాదనలు పంపినారని బడ్జెట్ విడుదల అయితే నూతన బిల్డింగ్ పనులు మొదలు పెడతామని ఆయన వివరణ ఇచ్చారు.

# కాడెద్దులు కరువాయే- యంత్రాల సేద్యం

## ఆధునిక వ్యవసాయంలో నేటి రైతు పరిస్థితి..!



కడప మేజర్‌న్యూస్ : సాంకేతిక పరిజ్ఞానంలో కొత్త పుంతలు తొక్కుతున్న క్రమంలో కాడెద్దులు కరవయ్యాయి. యంత్రాల సేద్యం బరువవుతోంది. వ్యవసాయంలో నేటి రైతు పరిస్థితి ఇది. వ్యవసాయం అనగానే మనకు గుర్తొచ్చేది ఎద్దులు, బండ్లు, పరికరాలు. కానీ యాంత్రిక జీవనం సాగిస్తున్న సగటు రైతు ఇవన్నీ పక్కనపెట్టాడు. ఏ గ్రామంలో చూసినా వ్యవసాయానికి యంత్రాలనే ఉపయోగిస్తున్నారు. కాడెద్దులు దొరకడం గగనం అవుతోంది. రూ.70 వేల నుంచి లక్షరూపాయలు వెచ్చిస్తే గానీ కాడెద్దులు దొరకవు. పైగా గ్రాసం కొరత తీవ్రస్థాయిలో ఉండడంతో వీటిని పోషించాలంటే రైతుకు సాధ్యం కాలేదు. అదే విధంగా గ్రాసం కోసం సాగించే పంటలు కూడా చాలా అరుదుగా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా పశుగ్రాసం కోసం ఉపయోగపడే వేరుశనగ వంటి పంటలకు రైతులు స్వస్తిపలికారు. విపరీతమైన ఖర్చురావడం, చేతికందిన దిగుబడికి సరైన గిట్టుబాటు ధర లభించకపోవడం ఇత్యాది కారణంగా గ్రాసం కోసం వినియోగించే పంటలకు దూరమవుతున్నట్లు రైతులు వెల్లడించారు. ప్రస్తుత పరిస్థితులు చూస్తే నాగలిబట్టి సేద్యం చేసే రైతు ఎక్కడా కనిపించడం లేదు. పంట నూర్పిడి కోసం వివిధ రకాల యంత్రాలు అందుబాటులోకి రావ డంతో పొలం గట్లపైనే దిగుబడి పొందడం, విక్రయించడం జరుగుతోంది. దీంతో గ్రాసం సమస్య ఎదురవుతోంది. ఈ పరిస్థితులలో ఎద్దులను పెంచి పోషించాలంటే సగటు రైతుకుఎంతో కష్టం ఎదురవుతోంది. ఈ పరిణామాల నేపథ్యంలో కాడెద్దులకు బదులుగా యంత్రాలను ఉపయోగిస్తున్నట్లు రైతులు వెల్లడించారు. యంత్రాల సేద్యం కూడా రైతుకు భారమవుతోంది. డీజల్ ధరలు విపరీతంగా పెరగడంతో వాటిని ఉపయోగించుకోవడానికి రైతులు వ్యయ ప్రయాసలు ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితులలో సామాన్య రైతులు యంత్రాల సేద్యం ఉపయోగించాలంటే బాడుగలు చెల్లించలేక అనేక కష్టాలు ఎదుర్కొంటున్నారు. అడుగులు, మరోవైపు వ్యవసాయ కూలీల ఖర్చులు, సస్యరక్షణ చర్యలు, ఎరువుల ధరలు కలిపి ఖర్చు తడిసిమోపెడవుతుంది. ప్రభుత్వాలు కూడా సరైన ప్రోత్సా హం అందించకపోవడంతో వ్యవసాయం భారమవు తుందని సామాన్య రైతులు అభిప్రాయపడుతున్నారు. కాడుద్దెల వ్యవసాయం పునర్ధర్శనం కావాలంటే పశుసంపద పెరగాలి. పశువులను పోషించడానికి ఉపయోగపడే వేరుశనగ, జొన్న, కొర్ర తదితర పంటలను సాగు చేయాల్సిన అవసరం ఉంది. ఇలాంటి పంటల ను సాగుచేయాల్సిన అవసరం ఉంది. ఇలాంటి పంటలను సాగుచేయాల్సిన అవసరం కూడా ఉంది. ముఖ్యంగా వ్యవసాయరంగానికి దీర్ఘకాలిక రుణాలు, లేదా వడ్డీలేని రుణాలు అందిస్తే రైతుకు ఉపశమనం కలుగుతుందని మేథావులు అభిప్రాయపడుతున్నారు. ఆ దిశగా అధికార యంత్రాంగం స్పందించాలని ఆశిద్ధాం.

# అన్నమయ్య జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఎన్డీఏ కూటమి నేతలు



సుండుపల్లి మేజర్ న్యూస్ నూతనంగా భాద్యతలు చేపట్టిన కలెక్టర్ చమకూరి శ్రీధర్‌ని మరియు జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ను కలెక్టరేట్ లో మర్యాద పూర్వకంగా కలిసి ఎన్డీయే కూటమి నేతలు సత్కరించి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా రాజంపేట అసెంబ్లీ పార్లమెంట్ నియోజక వర్గ జనసేనపార్టీ నాయకులు రామ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యల పరిస్కారం కోసం పలు అంశాలపై వారి దృష్టికి తీసుకెళ్లి సుదీర్ఘంగా చర్చించారు. వారు సానుకూలంగా స్పందించి మేజర్ సమస్య లను గుర్తించి తక్షణమే పరిస్కారం అయ్యేలా కృషి చేస్తామని అదేవిధంగా ఎన్డీయే కూటమి ప్రభుత్వం నుంచి వెలువడే ప్రతి సంక్షేమ పథకాలు ద్వారా నిరంతరం అలసత్వం లేకుండా ప్రజాభివృద్ధి కోసం జిల్లా వ్యాప్తంగా క్షేత్ర స్థాయిలో ప్రభుత్వ ఫలాలు ప్రజలకు చేరేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర చేనేత జనసేన ప్రధాన కార్యదర్శి అడపా సురేంద్ర, తంబల్లపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పరిశీలకులు మల్లికార్జున నాయుడు, మదనపల్లె జనసేన నాయకులు అశోక్, బీజేపీ నేత రమణగౌడ, సీనియర్ నేత ఎం.వెంకటరమణ, జనసేన తెలుగుదేశం బీసీ నేత గంతల చెన్నకృష్ణ, జనసేన యువనేత సలీమ్, రెడ్డిశేకర్ ఎన్డీయే కూటమి శ్రేణులు జనసైనికులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి

## సిఐటియు డిమాండ్



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేసి , స్కీమ్ వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించి మినిమం 26,000 వేల జీతం పెంచి, కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని సిఐటియు ఆల్ ఇండియా పిలుపులో భాగంగా కడప జిల్లా పోరుమామిళ్ల ఎమ్మార్వో, సిడిపిఓ ఆఫీస్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు భైరవప్రసాదు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు కోడ్ లుగా తీసుకురావడం అత్యంత దుర్మార్గమైన చర్య అని తెలిపారు. విభజన చట్టంలో ఆంధ్రప్రదేశ్ లో కడపలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని గుర్తు చేశారు. కార్మికులు ఉద్యోగుల ద్వారా అధికారంలోకి వచ్చినటువంటి కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులకు వ్యతిరేకంగా చేయడం దారుణమని తెలిపారు. దేశంలో ఉన్న ప్రభుత్వ సంస్థలన్నీ ప్రైవేటీకరించడం వారి చేతగానితనానికి నిదర్శనం అని తెలిపారు. రాష్ట్రంలో కాంట్రాక్టు కార్మికుల సమస్యలు స్కరించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ మున్సిపల్, విద్యుత్, ఆశా, కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ ఆప్ కాసు ప్రభుత్వ డిపార్ట్మెంట్లో పనిచేసే కాంట్రాక్టు ఉద్యోగులను పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలు మధ్యాహ్న భోజనం ,విద్య, వైద్య రంగంలో పనిచేసే వారందరికి జీతాలు పెంచి ఉద్యోగ భద్రత కలిగించాలన్నారు. ఆటో, హా మాలీ,బిల్డింగ్, తోపుడు తదితర అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం చేయాల డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కంట శ్రీనివాసులు, అంగన్వాడీ కార్య కర్తలు సిఐటి జిల్లా కమిటీ సభ్యురాలు విజయమ్మ అంగన్వాడి ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు మేరీ దస్తగిరి అమ్మ జ్యోతిమ్మ రేణుక విజయమ్మ ,మేటి సంఘం నాయకురాలు షేక్ గౌసియాభేగం జ్యోతిమ్మ తదితరులు డ్రైవర్ల సంఘం, షరీఫ్, రవి బీబి, లక్షుమ్మ మహభూబుచాంద్ భారతి, పక్కీరమ్మ పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడు నాగరాజు సేవలు మరువలేనివి : ఎంఈఓ



ములకలచెరువు, మేజర్‌న్యూస్ : ములకలచెరువు మండలంలోని గూడుపల్లి పంచాయతీ తనకంటివారిపల్లికి చెందిన పి. నాగరాజు 1984 సంవత్సరంలో ఉపాధ్యాయ ఉద్యోగంలో చేరి మండలంలోని తనకంటివారిపల్లిలో మొదట ఉపాధ్యాయునిగా ప్రయాణం ప్రారంభించి 41 సంవత్సరాలుగా ఎంతోమంది విద్యార్థులకు విద్యాభ్యాసం చేయించి మండలంలోని పలు పాఠశాలలో విద్యను బోధిస్తూ నేటి వరకు ములకలచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఆయన పదవీ విరమణ చేశారు.ఈ సందర్భంగా ఆయనను మండల విద్యాశాఖ అధికారి వెంకటరమణ, ప్రధానోపాధ్యాయులు పి కృష్ణారెడ్డి పాఠశాల తోటి ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సీఐ తమ్మిశెట్టి మధు,సెబ్ సీఐ రామ్మోహన్ విచ్చేసారు.మండలంలోని ఉపాధ్యాయులు అమరనాథరెడ్డి, రామకృష్ణ, శ్రీరాములు,నౌషాద్, వెంకటరమణ, సుబ్బరాయప్ప,షాబాబ్, ఉమశంకరెడ్డి, శంకరమ్మ, వెంకటరమణ నాయక్, రెడ్డిబాషా, మల్లికార్జున, రెడ్డప్ప, రమణప్ప, భాస్కరరెడ్డి, రామచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# జమ్మలమడుగు ఐటిఐ కాలేజ్ నందు జాబ్ మేళా




జమ్మలమడుగు రూరల్, మేజర్‌న్యూస్: జమ్మలమడుగులోని ఐటిఐ కాలేజ్ నందు బుధవారం జాబ్ మేళా ప్రిన్సిపాల్ నవరూప కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జాబ్ మేళాకు వివిధ ఎం న్ సి కంపెనీలు అమర్ రాజా బ్యాటరీస్, గ్రీన్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్, హోల్టెక్స్ అండ్ టెక్నాలజీస్, హెూలాండ్ ట్రాక్టర్ కంపెనీలకు మొత్తం 300 మంది అభ్యర్థులు హాజరైనట్లు ప్రిన్సిపల్ తెలిపారు. పాల్గొన్న వారిలో 180 మంది అభ్యర్థులు వివిధ కంపెనీలకు కలెక్ట్ అయ్యారని తెలిపారు. అనంతరం ప్రిన్సిపాల్ నవరూప్ కుమార్ మాట్లాడుతూ జాబ్ మేళాను విద్యార్థులందరూ వినియోగించుకుని ఇదే కాదు సాధించడం మరి భవిష్యత్తుకు ఎంతో ఉపకారంగా ఉంటుందని తెలిపారు.

# సజ్జ పంటలను పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారి



పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ : మండలంలోని శ్రీనివాసపురం గ్రామంలో బుధవారం మండల వ్యవసాయ శాఖ అధికారి సజ్జ పంటను పరిశీలించడం జరిగింది.... ఈ సందర్భంగా రైతులకు తగు సూచనలు సలహా లు ఇవ్వటం జరిగింది ప్రస్తుతం మండల వ్యాప్తంగా 652 హెక్టార్లలో, వరి, మినుము, సజ్జ, వేరుశనగ, కంది, చామంతి, ఉల్లి పంటలను సాగు చేయడం జరిగిందనీ తెలిపారు. రైతులు ఏవైనా సందేహాలు ఉంటే సంబంధిత రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించి తగు సూచనలు తీసుకోవచ్చని కోరారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి గంగాధర్ రెడ్డి పాల్గొన్నారు.

# ఉచిత ఇసుక పాలసీ రాష్ట్ర ప్రజలకు ఓ వరం

## టిడిపి సీనియర్ నాయకులు డ్యాన్స్ రెడ్డెప్ప హర్షం



మదనపల్లె, మేజర్‌న్యూస్ : ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకొచ్చిన ఉచిత ఇసుక పాలసీ విధానం రాష్ట్ర ప్రజలకు ఓ వరమని రెడ్డి బిల్డర్స్ అధినేత,టిడిపి సాంస్కృతిక కళల విభాగం జిల్లా నాయకులు డ్యాన్స్ రెడ్డెప్ప హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం అవలంబించిన ఇసుక విధానంతో సామాన్య ప్రజలు ఇల్లు కట్టుకోలేని పరిస్థితి ఉండేదన్నారు.తద్వారా భవన నిర్మాణ కార్మికులు,దినసరి కూలీల ఉపాధిపై తీవ్ర ప్రభావం చూపిందన్నారు.వీటిని అన్నింటిని గుర్తించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ఇళ్లను నిర్మించుకునేందుకు ప్రజలకు ఉచితంగా అందిస్తామని హామీ ఇచ్చారని,అదే ప్రకారం అధికారంలోకి వచ్చిన నెలలోపే ఉచిత ఇసుక పాలసీని తీసుకొచ్చి హామీని నిలబెట్టుకున్నారన్నారు.దీంతో ఇళ్లను నిర్మించుకోవాలనే పేద ప్రజలు,భవన నిర్మాణ కార్మికుల జీవితాల్లో ఆనందం వెల్లివిరిసిందన్నారు.ఉచిత ఇసుక పాలసీ ద్వారా ప్రజలు,భవన నిర్మాణ కార్మికులకు వరమిచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇతర మంత్రులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

## ఫారెస్టు రెంజ్ అధికారి పి.బాలసుబ్రమణ్యం



వేంపల్లె, మేజర్‌న్యూస్: పర్యావరణ సమతుల్యత, పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని వేంపల్లె అటవీశాఖ రేంజ్ అధికారి పి. బాలసుబ్రమణ్యం పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీలో అమ్మ పేరిట ఒక చెట్టు కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భూమిపై మానవాళి మనుగడకు ప్రకృతి సమతుల్యత ఎంతో అవసరమన్నారు. అందువల్ల అడవులు, చెట్లు నరికివేత మానుకోవాలని సూచించారు. మొక్కలు పెంచడం ద్వారా చల్లని వాతావరణంతో పాటు పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా, ఏఓ రవికుమార్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మధుసూదన్, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ రెడ్డి, అధ్యాపకులు లక్ష్మిప్రసాద్, అటవీ అధికారులు మధు, శివమోహన్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా

## ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి



చెన్నూరు మేజర్ న్యూస్: ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా అని రాయలసీమ ఎక్స్ప్రెస్ వే ప్రైవేట్ లిమిటెడ్ అధికారుల పై కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి మండిపడ్డారు.బుధవారం మండల పరిషత్ సభ భవనంలో ఎంపిపి చీర్ల సురేష్ బాబు అధ్యక్షతన నిర్వహించిన సర్వ సభ్య సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా హాజరయ్యారు.సర్వ సభ్య సమావేశానికి హాజరైన అర్ఈపీఎల్(టోల్ గేట్ ) అధికారులతో మాట్లాడుతూ జాతీయ రహదారిలో టోల్గేట్ పెట్టి డబ్బులు వసూలు చేసుకోవడం తప్ప ప్రజా సమస్యలు పట్టించుకున్న దాఖలాలు లేవని కనీస అవసరాలు కూడా తీర్చలేని విధంగా నేషనల్ హైవే అధికారుల తీరు ఉందని ఇలాగైతే టోల్గేట్ మూసివేయాల్సి వస్తుందని హైవే అధికారులకు తీరుపై ఎమ్మెల్యే అసహనం వ్యక్తం చేశారు.పాత టోల్ గేట్ వద్ద లైట్లు లేక ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు.అలాగే చెన్నూరు కొత్త రోడ్డు వద్ద ఇప్పటివరకు బస్ షెల్టర్,సర్వీస్ రోడ్లు,డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం కొరకు పట్టించుకున్న పాపాన పోలేదని నేషనల్ హైవే అధికారుల నిర్లక్ష్యం వల్ల ఎన్నో నిండు ప్రాణాలు ప్రమాదవశాత్తు గాలిలో కలిసిపోయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఇంతటి నిర్లక్ష్యానికి గురైన హైవే అధికారుల పై చర్యలు ఎందుకు తీసుకోకూడదాని ఆయన నేషనల్ హైవే అధికారులను ప్రశ్నించారు.ఎన్నో సంవత్సరాలనుండి సమస్యలు అలానే ఉన్నాయని ఇప్పుడైనా పనులు మొదలు పెట్టి త్వరగా పనులు పూర్తి చేయాలనీ ఆదేశించారు.ఎన్ని రోజులలో నేషనల్ హైవే పెండింగ్ పనులు పూర్తి చేస్తారో కచ్చితంగా చెప్పాలని ఆయన వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఒకవేళ మీరు చెప్పిన సమయానికి చెప్పినట్లుగా పనిచేయకపోతే సహించేది లేదని ఆయన వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

# అధికారులూ...స్పందించండీ

**దండు వద్ద రిక్వెస్ట్ స్టాపింగ్ బోర్డు ఏర్పాటు చేసి బస్సులు ఆపాలి స్థానిక ప్రజలు వేడుకోలు**




కడప సిటి మేజర్‌న్యూస్: నగర శివార్లలో ఉన్న దండు హరిజన వాడ, కమలా నగర్ ఎస్టీ కాలనీ. ఆంజనేయస్వామి గుడి దగ్గర ఆర్టీసీ రిక్వెస్ట్ స్టాంపింగ్ బోర్డు ఏర్పాటు చేసిస్థానిక ప్రజల దీర్ఘకాలిక సమస్యను సంబంధించిత అధికారులు పరిష్కరించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు ఈ ప్రాంతంలో ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల ప్రజలు ఎక్కువగా ఉన్నారని వారంతా వారి అవసరాల నిమిత్తం ప్రతి నిత్యం కడప నగరానికి రావాల్సి వుంది ఇక్కడ ఎస్సీ ఎస్టీ లతో పాటు బీసి కాలనీ కూడా ఉంది ఈ మూడు కాలనీలకు సంబంధించి దాదాపు 500 కుటుంబాలు ఇక్కడ నివాసం ఉంటున్నారు ముఖ్యంగా, విద్యార్థులు, మహిళలు, యువకులు,(కూలిపని) బేల్దారి పనులు చేసుకొనే వారు, షాపుల్లో పని చేసేవారు ఈ ప్రాంతం నుండి ప్రతి రోజూ కడప రావాల్సి ఉంటుంది ముఖ్యంగా విద్యార్థులు పాఠశాలలకు వెళ్ళేందుకు సరైన బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు బస్సులు లేక పోవడంతో విద్యార్థులు, కార్మికులు, మహిళలు ఆటోలను ఆశ్రయించా ల్సి వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు ఆటోలో ప్రయాణం చేస్తే రూ 20 లు చెల్లించాల్సి ఉంటుందని చెబుతున్నారు ఉదయం కడపకు పోయి రావాలంటే రూ 40 లు ఖర్చు మళ్లీ మధ్యాహ్నం నుంచి పోయి సాయంత్రం రావాలంటే అదనంగా మరో రూ 40 లు అంటే ప్రతి రోజూ ప్రతి ఒక్కరూ రూ 80 లు ఆటోలకు చెల్లించాల్సి ఉంటుంది అదే ఖర్చు తగ్గించుకొనేందుకు బస్సులో ప్రయాణం చేయాలంటే ఇటు అలంఖాన్ పల్లెకు లేదా వినాయక నగర్‌కు వెళ్ళాలి ఎందుకు కంటే బస్సు స్టాంపింగులు ఈ రెండు చోట్ల మాత్రమే ఉన్నాయి. ఆలంఖాన్ పల్లెలో బయలుదేరిన బస్సు వినాయక నగర్ వరకు ఏ బస్సు కూడా ఇక్కడ ఆపండి లేదు. అలంఖాన్ పల్లె, వినాయక నగర్ మధ్యలో ఈ దండు, కమలా నగర్ ప్రాంతం ఉన్నందున ఎవరూ పట్టించుకోవడం లేదు బస్సు ప్రయాణం చేయాలంటే ఇటు అలంఖాన్‌కు కిలోమీటర్ అటు వినాయక నగర్‌కు కిలో మీటర్ విద్యార్థులు, కార్మికులు, మహిళలు నడవాల్సిన పరిస్థితి నెలకొంది.ప్యాసింజర్ ఎక్కడ చేయి ఎత్తితే అక్కడ బస్సు నిలిపాలని నిబంధన ఉన్నప్పటికీ కనీసం ఆర్డినరీ పల్లె వెలుగు బస్సులు కూడా ఆపక పోవడం పట్ల తమను నిరాశకు గురి చేస్తోందని వారు వాపోతున్నారు. అనేక సార్లు సంబంధిత అధికారులకు వినతి పత్రం ఇచ్చినప్పటికీ తమ సమస్య తీరడం లేదని మిమ్మల్ని పట్టించు కొనే నాధుడే లేడని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు కొన్ని దశాబ్దాల నుంచి మాకు బస్సు సౌకర్యం లేదంటున్నారు ఏదిఏమైనా దండు, కమలానగర్ ఆంజనేయస్వామి గుడి దగ్గర రిక్వెస్ట్ ఆర్టీసీ బస్టాప్ ను ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు

# కలెక్టర్‌కు కలిసిన ఏపియన్‌జిజివో నాయకులు



కడప అగ్రికల్చర్ మేజర్ న్యూస్ : వైస్సార్ కడప జిల్లా అధ్యక్షులు బి శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి డి రవికుమార్ ఆధ్వర్యములో నూతనంగా బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ శివశంకర్ లోతేటిని మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్ శివశంకర్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధిలో అందరం కలిసి ప్రభుత్వ పథకాలు ప్రజలకు సేవా చేద్దాం అన్నారు ఉద్యోగుల సమస్యలు ఉంటే నేరుగా రండి పరిష్కరించుకుందాం అన్నారు, ఈ కార్యక్రమములో ఏపీఎన్‌జిజివో అసోసియేషన్ జిల్లా కార్యవర్గం తిమ్మారెడ్డి, నిత్యపూజయ్య, శ్రీనివాసులు బాలపులయ్య, రాజశేఖర్, పోల్ రెడ్డి, నరసింహా రెడ్డి మరియు సిటీ, అధ్యక్షులు చిన్నయ్య, కార్యదర్శి సైలెశ్వేర్ రెడ్డి, మహిళా యన్‌జివో నేతలు గౌరీ జోతి, సుహాసిని, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు ఆరోగ్య సూత్రాలు పాటించాలి



లక్కిరెడ్డిపల్లె మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరు ఆరోగ్య సూత్రాలు పాటించాలని దేవళంపల్లె డాక్టర్ నజీయామహతాజ్ పేర్కొనారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన నీత్‌అభియోగ్ కార్యక్రమంలో సంపూర్ణిత అభియాన్లో పోగ్రాంలో భాగంగా 40 సూచికలులో భాగంగా ఆరోగ్యపరిరక్షణ కార్యక్రమం బుధవారం దేవళంపల్లె గ్రామంలో ఏర్పాటు చేసి 30 సంవత్సరాలు పైబడిన వారికి షుగర్,బిపి, రక్త నమూనాలను సేకరించారు. ఈసందర్భంగా డాక్టర్ నజీయా మోహతాజ్ మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు.డయాబెటిస్ ఉన్న వారు ఆరోగ్య సూత్రాలు పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు వర్షాకాలంలో చుట్టూ పరిసరాలలో శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మలేరియా డెంగు వంటి వ్యాదులు ప్రభలకుండా జాగ్రతలు పాటించాలన్నారు. ఈకార్యక్రమంలో వైద్యసిబ్బంది, సుదీషన, ఎల్లి షకీలా, క్యాంపు అధికారి వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మా భూమిని బలవంతంగా స్వాధీనం చేసుకోవాలని చూస్తున్నారు

**న్యాయం చేయాలని ఎమ్మెల్యేను ఆశ్రయించిన బాధితులు**



మదనపల్లె,మేజర్‌న్యూస్: మా భూమిని బలవంతంగా స్వాధీనం చేసుకోవాలని చూస్తున్నారని బాధితులు ఎమ్మెల్యే జహాకి విన్నవించుకున్నారు. మీరైనా న్యాయం చెయ్యండి, నా భూమిలో కక్ష కట్టి శవాలను పాతి పెట్టించారు.నేటికీ భూమిని నా ఆదినంలోకి తీసుకోనివ్వకుండా అడ్డుకుంటున్నారు.అధిక మొత్తంలో భూమ్మీద పెట్టుబడి పెట్టాను .ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నా ఏమి చెయ్యలేని స్థితిలో ఉన్నాను, న్యాయం చేసి ఆదుకోవాలని మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషాకు బుధవారం బాధితురాలి శ్రీలక్ష్మి తండ్రి యేసు వర్ధన్ రావు మొర పెట్టకున్నారు.ఎమ్మెల్యేకు ఆయన విన్నవించుకున్న వినతిపత్రంలో వివరాలు ఇలా ఉన్నాయి.భూమి మాకు అమ్మవా,ఇక చూసుకో మా ప్రతాపం అంటు వైసీపీ పార్టీకి చెందిన ఇద్దరు సర్పంచులు కలిసి ప్రభుత్వ ఉద్యోగికి చెందిన లక్షలు విలువచేసే భూమి ఎవరికి దక్కకూడదని కక్ష పెంచుకున్నారు.భూమి వారికి అమ్మలేదని అక్కసుతో భూమికి ఆనుకుని ఉన్న పల్లెలో ఎవరైనా చనిపోతే ప్రజలను రెచ్చగొట్టి ఆ భూమిలో పాతిపెట్టించడం వీరి నైజం.అల్లాడి శ్రీలక్ష్మి అనే మహిళ చెప్పిన వివరాలు ఇలా ఉన్నాయి.పెరం పాపిగాడు కొడుకు పేరం రామయ్య,పాపిగాడు మనవడు పేరం వెంకటప్ప లకు డాక్యుమెంట్ నెంబర్ 15 94/19 66 సర్వేనెంబర్ 810 లో 99 సెంట్లు భూమి కలదు. ప్రస్తుతం ఈ 99 సెంట్లు పేరం రామయ్య పేరు మీద కలదు.పేరం రామయ్యకు ఆరు మంది కొడుకులు. ఈ ఆరు మందిలో బోడిరెడ్డి గారి రామిరెడ్డి కుమారుడు బి.రామకృష్ణారెడ్డికి అమ్మేశాడు.డాక్యుమెంట్ నెంబర్ 98 09 /2007,9909/2007 రికార్డ్ కలదు.మాకు భూమిలో భాగం ఉందని సిటిఎం క్రాస్ గ్రామస్తులు కోర్టుకు వెళ్లారు.కొన్నాళ్ల తర్వాత రామకృష్ణారెడ్డికే భూమి చెందుతుందని కోర్టు 2011లో తీర్పునిచ్చింది.రామకృష్ణారెడ్డి నుంచి అల్లాడి శ్రీలక్ష్మి 2018లో 99 సెంట్లు భూమిని కొనుగోలు చేసింది.ఈమె పేరు మీద వన్ బి,అడంగల్,పాస్బుక్ ఒరిజినల్ ఉన్నాయి.25 లక్షల రూపాయలతో మోరీలు వేసుకొని,మా భూమి చుట్టూ కాంపౌండ్ వేసి పెట్టుకున్నాం.సర్పంచ్ లిద్దరు వచ్చి భూమి అమ్మాలని కోరారు.భూమి అమ్మడం లేదని ఖరాఖండిగా చెప్పామన్నారు.డబ్బులు అయినా ఇవ్వకపోతే కూల్చేస్తామని బెదిరించారు.మా మీద కక్ష పెంచుకొని డిసెంబర్ 2022న తెల్లవారుజామున మూడు గంటల సమయంలో భూమి చుట్టూ నిర్మించుకున్న కాంపౌండును కూల్చేశారు. భూమికి ఆనుకుని ఉన్న గ్రామంలో ఎవరైనా వ్యక్తులు చనిపోతే మా పొలంలో పాతి పెట్టించారు.అప్పటి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి మా మీద చెప్పితే కేసులు పెడతాం.అవసరమైతే మీ అంతు చూస్తామంటు బెదిరించారన్నారు. అప్పటి అధికారులకు చెప్పిన వారు కూడా వారికే కొమ్ముకాశారు.ప్రభుత్వ ఉద్యోగి కావడంతో అక్రమ కేసులు పెట్టి మరింత తీవ్ర ఇబ్బందులు పెడతారన్న భయంతో బాధను దిగమింగుతూ సైలెంటుగా ఉన్నామని,వైసిపి పార్టీ మాజీ మంత్రి,ఎంపీల అండదండలతో రెచ్చిపోయి ఇటువంటి పనులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేకి విజ్ఞప్తి చేశారు.వెంటనే సంబంధిత అధికారులకు వారి సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే ఆదేశించాడు.

# అక్కినేని నాగార్జున ఫ్యాన్స్ ఆధ్వర్యంలో రక్తదానం



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ : స్థానిక పట్టణంలోని ఓ ప్రవేట్ ఆసుపత్రి నందు చికిత్స పొందుతున్న కడపజిల్లా చాపాడు మండలం అగ్రహారం గ్రామానికి చెందిన వై. రామచంద్రరెడ్డి రక్త హీనతతో బాధపడుతున్నట్లు వారి కుటుంబ సభ్యులు అక్కినేని నాగార్జున ఫ్యాన్స్ ప్రెసిడెంట్ నల్లం రవిశంకర్ ను సంప్రదించగా రోగికి అవసరమైన ఓ పాజిటివ్ రక్తం అందిచాలని కోరగా, ఆయన స్పందించి ప్రొద్దుటూరు పట్టణంలో వైభవ్ మొబైల్ షాప్ నిర్వాహుడు తిరుపతి రెడ్డి ద్వారా రక్తదానం చేశారు. అడిగిన వెంటనే రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన తిరుపతి రెడ్డికి అక్కినేని అభిమానులు తరుపున అలాగే రోగి బంధువుల తరుపున హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.

# వరి పంట పరిశీలన

**వ్యవసాయ సహాయ సంచాలకులు నరసింహారెడ్డి**



వల్లూరు మేజర్‌న్యూస్: మండల పరిధిలోని తప్పెట్ల గ్రామంలో సాగు చేస్తున్న వరి పంటను మండల వ్యవసాయ అధికారి సాయి జ్యోతి తో కలిసి పరిశీలించిన వ్యవసాయ సహాయ సంచాలకులు నరసింహారెడ్డి, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి పంటలో ఉల్లికోడు ఆశించడానికి అవకాశం ఉన్నందున రైతులందరూ వరి నాటిన 20 రోజుల తర్వాత ఫిప్రోనేల్ గుళికలు ఎకరాకు ఎనిమిది కేజీల చొప్పున వేసుకున్నట్లయితే ఉల్లి కోడుతో పాటు కాండం తొలుచు పురుగు మరియు ఆకుముడుత పురుగును కూడా నివారించుకోవచ్చుని అన్నారు, వీటిని పొలంలో పల్చగా నీరు ఉంచి ఇసుకతో కలిపి చల్లుకోవాలని తెలియజేశారు, అదేవిధంగా 21 రోజుల నారుమడిలో కార్బో ఫ్యూరాన్ 3జి గుళికలు సెంటుకు 160 గ్రాముల చొప్పున ఇసుక కలిపి చల్లుకున్నట్లయితే అన్ని రకాల చీడపీడల నివారణ జరుగుతుందని తెలియజేశారు, పంట నాటిన తర్వాత ఆకుముడత పురుగు గాని కాండంతొలుచు పురుగు గాని గుర్తించినట్లయితే కార్టప్ హైడ్రోక్లోరైడ్ రెండు గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని తెలిపారు, అనంతరం మండల వ్యవసాయ అధికారి సాయి జ్యోతి మాట్లాడుతూ రైతులందరూ పొలంలో పంట నాటేటప్పుడు రెండు మీటర్లకు 20 సెంటీమీటర్లు చొప్పున తూర్పు పడమర దిశగా కాలిబాటలు తప్పనిసరిగా తీసుకోవాలని తెలియజేశారు, దీనివలన పొలంలో గాలి వెలుతురు బాగా ప్రసరించి చీడపీడల ఉధృతి తక్కువగా ఉంటుందని తెలియజేశారు..

# డ్రైనేజ్ పూడిక తీసివేత



యర్రగుంట్ల మేజర్ న్యూస్ నగర పంచాయతీ పరిధిలోని దొండపాడు రాస్తా సంబంధించి డ్రైనేజీలోని పూడిక తీసివేసే పనులు మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులు బుధవారం చేపట్టారు. గత వారంలో డ్రైనేజీ కాలువల శుభ్రం చేయడానికి మున్సిపల్ కమిషనర్, అధికారులతో పరిశీలించిన జగదీ ప్రజా సమస్యలపై కృషి చేస్తామని, జనసేన పార్టీ ముందుంటుందని, ఎన్డీఏ కూటమి ప్రజా సమస్యలు పరిష్కరించడానికి ముందుంటుందని జనసేన పార్టీ కోఆర్డి నేటర్ దేరంగుల జగదీష్ తెలియజేశారు. మున్సిపల్ పరిధిలోని ప్రజా సమ స్యల పరిష్కారం తుమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి ఆధ్వర్యంలో కూటమి ముందంజలో ఉంటుందన్నారు. కార్యక్రమంలో బత్తల నాగరాజు, భాస్కర్, పవన్ కుమార్, శివ పాల్గొన్నారు.

# క్రీడలు ఆత్మ విశ్వాసాన్ని పెంపొందిస్తాయి !

మొదటిపేజీ తరువాయి




సక్రమంగా సద్వినియోగించి ఉంటే.. రాష్ట్రం నుండి వందలాది క్రీడాకారులు దేశ ప్రపంచ స్థాయిలో క్రీడా ఆనిముత్యాలుగా మెరిసేవారన్నారు. క్రీడల్లో నైపుణ్యాన్ని పెంపొందించే కోచ్ లకు గత ప్రభుత్వం జీతాలను కుడా సరిగా అందించలేక పోయిందని. ప్రస్తుతం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ 35 రోజుల్లోనే.. ముఖ్యమంత్రి చొరవతో జిల్లాలోని కోచ్ లకు పెండింగ్ సాలారీలను చెల్లించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిజాయితీగా పనిచేసే వారికి తప్పక గుర్తింపునిస్తుందని.. అది ఏ రంగమైనా సరే నిజాయితీగా, విలువలతో విధులు నిర్వర్తించే వారికి సహాయ సహకారాలు అందిస్తుందనన్నారు. క్రీడా విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగించుకుని జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులుగా గుర్తింపు పొందాలని మంత్రి క్రీడాకారులకు సూచించారు. ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ. జాతీయ క్రీడ అయిన హాకీ సౌత్ జోన్ టోర్నమెంటును పులివెందుల పట్టణంలో నిర్వహించుకోవడం ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ.. ప్రతి జిల్లాలో గ్రామీణ స్థాయి నుండి క్రీడా అణిముత్యాలను దేశ, ప్రపంచస్థాయిలో మెరిసేలా ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్సీ రవీంద్రనాథ్ రెడ్డి (బి టెక్. రవి) మాట్లాడుతూ హాకీ మన జాతీయ క్రీడగా ఎంతో ప్రాచుర్యం పొందిందన్నారు. రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు మన కడప జిల్లాలో నిర్వహించడం ద్వారా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన క్రీడాకారుల మధ్య స్నేహ భావము పెంపొందించడం జరుగుతుందన్నారు. మన ముఖ్యమంత్రి క్రీడా రంగంపై అత్యంత శ్రద్ధ వహిస్తుండడం మన అదృష్టమన్నారు. భవిష్యత్తులో శాప్ సంస్థ మరింత అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. సభా కార్యక్రమానికి ముందుగా ప్రార్థనా గీతం, జాతీయ పతాక ఆవిష్కరణలతో కార్యక్రమాలకు శ్రీకారం చుటారు. కార్యక్రమానికి హాజరైన అతిధులు బెలూన్లు వదిలి, క్రీడా జ్యోతి వెలిగించి క్రీడోత్సవాలను ప్రారంభించారు. అనంతరం దక్షిణాది రాష్ట్రాల నుండి వచ్చిన క్రీడాకారుల నుండి గౌరవ వందనం స్వీకరించి, తదనంతరం హాకీ క్రీడాకారులను పరిచయం చేసుకుని టోర్నమెంటును లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర హాకీ అసోసియేషన్ ఆర్కిటెక్ నిరంజన్ రెడ్డి, ప్రెసిడెంట్ చాణిక్య రాజు, డిఎస్డీఓ జగన్నాథ్ రెడ్డి, ఆర్ అండ్ బి ఈ.ఈ సిద్దారెడ్డి నుండి వచ్చిన క్రీడాకారులు, కోచ్లు, శాప్ సిబ్బంది, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు

**వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి**
**జిల్లా పంచాయితీ అధికారి ధనలక్ష్మి**



అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్న్యూస్ : విధుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించలేదని, వ్యాధుల ప్రబల కుండా వెంటనే చర్యలు తీసుకోవాలని, గ్రామాలలో పరిశుభ్రత పాటించాలని జిల్లా పంచాయతీ అధికారి ధనలక్ష్మి పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. బుధవారం డివిజనల్ పంచాయతీ అధికారి పార్వతితో కలిసి పెనగలూరు మండలం లోని పెనగలూరు మరియు సింగారెడ్డిపల్లి ఎస్ డబ్ల్యూ పిసి షెడ్డులను ఆకస్మిక తనిఖీ చెయ్యడం జరిగింది. అలాగే మండల పరిషత్ కార్యాలయం పెనగలూరు నందు పంచాయతీ కార్యదర్శులు మరియు డిజిటల్ అసిస్టెంట్ లతో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేసి సూచనలు సలహాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెనగలూరు మండలంలో వర్షాకాల సమయంలో వ్యాధులు ప్రభల కుండా తీయనుకోవలసిన ముందస్తు చర్యలు తీసుకోవాలని, అలాగే గ్రామ పంచాయతీ లకు సంబందించిన అంశాలపై సూచనలు అందించారు. ప్రతి పంచాయతీ పరిధిలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రతి అధికారి విధులు నిర్వహించాలని, నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని, అలాగే ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ప్రజలకు కూడా అవగాహన కల్పించాలని వారు తెలియజేశారు. గ్రామస్థాయిలో ప్రతి అధికారి పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని, గ్రామాలలో ఎటువంటి వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని వారు ఆదేశించారు.



# మూతపడి అక్రమిత పాఠశాల భవనాన్ని స్వాధీనం చేసుకున్న అధికారులు



రామాపురం, మేజర్ న్యూస్: మండలంలోని చిట్లూరు పంచాయతీ చెరువు ముందర పల్లె లో మూతబడిన పాఠశాల భవనాన్ని స్థానిక వైసీపీ నాయకుడు ఆదిరెడ్డి అక్రమించుకున్నారని వాట్సాప్ లో ఫిర్యాదు రావడంతో మండల తాసిల్దార్ శ్రీనివాసులు, ఈవోపీఆర్డి ఉషారాణి, ఐసిడిఎస్ సూపర్వైజర్ సుజాత రెడ్డి లు బుధవారం వెళ్లి ఆయా పాఠశాల అంగన్వాడి పాఠశాల స్థలాన్ని సర్వే చేసి గుర్తించి అక్రమునకు గురైన పాఠశాల భవనాన్ని స్వాధీనం చేసుకొని అంగన్వాడి సిబ్బందికి అప్పజెప్పారు. ఈ కార్యక్రమంలో మండలఆర్ ఐ రవికుమార్, వీఆర్వో వెంకటసుబ్బయ్య, గ్రామ సర్వే మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యను అందించాలి

మొదటిపేజీ తరువాయి



కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు బోధించే ముందు ఉపాధ్యాయులందరు పాఠ్యాంశాలలోని వివిధ అంశాలపై ముందస్తుగా ప్రిపేర్ అయ్యి విద్యార్థులకు బోధించాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులతో మమేకమై వారి జీవిత ఆశయ వివరాలు అడిగి తెలుసు కున్నారు. నిర్దేశించుకున్న లక్ష్యసాధన కోసం నిర్విరామంగా కృషి చేయాలన్నారు.క్రమశిక్షణ పట్టుదలతో ముందుకు సాగితే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చునని విద్యార్థులకు సూచిస్తు, తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలన్నారు. అనంతరం స్వయంగా ఆయన పిల్లలతో కలసి మధ్యాహ్న భోజనం చేశారు. బంగాల దుంపకర్రీ సరిగా ఉడకలేదని సంబంధిత ఇన్చార్జిలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు ఇప్పటినుండి పద్ధతు లు మార్చుకొని పిల్లలకు అందించే భోజనంలో మంచి ఆహారం అందించక పోతే సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనం తరం స్టాఫ్రూంలో టీచర్లతో సమావేశమై పాఠశాలలో అందిస్తున్న విద్యా ప్రమాణాలు, చదువులో వెనకబడిన విద్యార్థుల కోసం తీసుకోవలసిన జాగ్రత్తలు, మెరుగైన విద్యాప్రమాణాలు అందించేందుకు తీసుకుంటున్న, తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు జారీ చేశారు. అనంతరం ప్రైమరీ హెల్త్ సెంటర్, తహశీల్దార్ ఆఫీసు, పోలీస్ స్టేషన్లను సందర్శించి అక్కడ పనిచేసే సిబ్బందికి తమ సామర్థ్యాలను మెరుగుపరుచుకుని ప్రజలకు మెరుగైన సేవలను ఆలస్యం లేకుండా అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ హైస్కూల్ హెడ్మాస్టర్, మండల రెవెన్యూ అధికారి,మండల విద్యాధికారి, పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్లు పాల్గొన్నారు.



# రవాణా మంత్రిని కలిసిన వేంపల్లె నేతలు



వేంపల్లె మేజర్ న్యూస్: రాష్ట్ర రోడ్డు రవాణా, క్రీడా, యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని వేంపల్లెకు చెందిన టిడిపి సీనియర్ నేత మహమ్మద్ షబ్బీర్ కలిశారు. బుధవారం స్థానిక ఎన్టీఆర్ సర్కిల్ ప్రాంతం వద్ద టిడిపి నాయకులతో కలిసి ఆయన మంత్రికి ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రికి శాలువ కప్పి పుష్పగుచ్ఛం అందజేశారు. మంత్రి రాంప్రసాద్ రెడ్డి మొదటి సారి నియోజకవర్గంలోని పులివెందులలో పర్యటించారు. తదనంతరం వేంపల్లె మీదుగా మంత్రి కడపకు బయలుదేరారు. ఈ నేపథ్యంలో బుధవారం సాయంత్రం వేంపల్లెలో టిడిపి శ్రేణులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. మంత్రిని కలిసిన వారిలో పెద్ద ఎత్తున టిడిపి శ్రేణులు ఉన్నారు.

సూర్య www.SURYAA.com
గత 17 సంవత్సరాల నుంచి దిగ్విజంగా నడుపబడుతన్న
సూర్య దినపత్రికకు విలేకరులు కావలెను
కడప జిల్లా - కలెక్టరేట్, ఎర్రముక్కపల్లి, రిమ్స్, దువ్వూరు, ప్రొద్దుటూరు రూరల్, వి.ఎన్.పల్లి, ముద్దనూరు, కొండాపురం, దువ్వూరు, బద్వేలు రూరల్, బద్వేలు అర్బన్, గోపవరం, బి.కోడూరు.
సంప్రదించాల్సిన నెంబర్లు :
9177345622, 9491490468

# మూడు ఇసుక ట్రాక్టర్లు సీజ్



రామాపురం మేజర్ న్యూస్: మండలంలోని చిట్లూరు పంచాయతీ పాలన్న గారి పల్లె వద్ద ఉన్న వంకలో అక్రమంగా ఎలాంటి పర్మిట్లు లేకుండా ఇసుక రవాణా చేస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లను బుధవారం రామాపురం పోలీసులు పట్టుకొని సీజ్ చేసినట్లు ఎస్సై వి.ఎల్ ప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుక కావాల్సిన లబ్ధిదారులు ఆధార్ కార్డు రేషన్ కార్డు తీసుకొని సంబంధిత అధికారులు సంపాదించి ఇసుకను తీసుకోవచ్చునని అన్నారు. అక్రమంగా ఎవరైనా ఇసుక రవాణా చేస్తే వారిపై చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.

# విద్యార్థులకు పలకలు నోట్ బుక్స్ పంపిణీ

### ట్రస్ట్ సభ్యులను అభినందించిన ఎంఈఓ సుహాసిని



కమలాపురం మేజర్ న్యూస్ విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తూ పలు సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు విద్యార్థిని విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతున్న మదర్ థెరీసా సేవ సమితి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జూటూరు విజయ్‌కుమార్‌కు అభినందనీయమని మండల విద్యాశాఖ అధికారి సుహాసిని అన్నారు, బుధవారం మండల పరిధిలో మునకవారి పల్లె లోని ఎంపీపీఎస్ స్కూల్లో విద్యార్థులకు శాందసాని ఫౌండేషన్ వారి ఆర్థిక సహాయంతో, కమలాపురం మదర్ థెరీసా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పలకలు, నోట్ బుక్స్, పెన్సిల్స్, బ్లాక్ బోర్డ్, ప్లేట్లు అందజేశారు. అనంతరం ఎంఈఓ సుహాసిని, ట్రస్ట్ చైర్మన్ జూటూరు విజయ్ కుమార్, విగ్నేష్ మాట్లా డుతూ విద్యార్థులకు సహాయం చేయడం అభినందనీయమని అన్నారు, గ్రామీణ ప్రాంతాల్లో కూలి పనులు చేసుకుంటూ పిల్లలను చదివిస్తుంటారు, అలా ఉండే గ్రామాల్లో సహాయం అందించడం విద్యార్థులను చదువు పట్ల ప్రోత్స హించడం అన్నారు, కార్యక్రమంలో నంద కిషోర్, ఉపాధ్యాయులు సాంబ శివుడు మురళి పాల్గొన్నారు.

# కార్మికులకు కనీస వేతనం అందించాలి : సిఐటియు




ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ కార్మికులకు కనీస వేతనం అందించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి సత్యనారాయణ విమర్శించారు. బుధవారము ఈ విషయమై స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద సిఐటి యు ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధా నాలు అవలంబిస్తోందన్నారు. దేశ వ్యాప్తంగా కార్మికులంతా కనీస వేతనాల కొరకు ఉద్యోగ భద్రత కొరకు రోడ్డెక్కి ఆందోళన చేయాల్సిన పరిస్థితి బీజేపీ ప్రభుత్వం కల్పించిందన్నారు కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి కార్మిక చట్టాలన్నీ గతంలో రద్దు చేసిందని, సుప్రీంకోర్టు ఆర్డర్ అనుగుణంగా వేతనాలు అమలు చేయడం లేదని, ప్రస్తుత ధరలకు అనుగుణంగా వేతనాలు 26 వేల రూపాయలు ఇస్తే గాని ఆ కుటుంబాలు బతకలేవని అన్నారు. ఇప్పటికైనా సుప్రీంకోర్టు ఆర్డర్ ప్రకారము కనీసవేతనం 26వేల రూపాయలు ప్రతి కార్మికునికి అమలు చేయాలని అన్నారు ఈ ఆందోళనలో సిఐటియు కార్యదర్శి విజయ్ కుమార్ మున్సిపల్ యూనియన్ కార్యదర్శి సాల్మన్ అధ్యక్షుడు చంటి కోశాధికారి రాఘవ ఆటో యూనియన్ కార్యదర్శి శేఖర్ ఎలక్ట్రికల్ యూనియన్ కార్యదర్శి బాలసుబ్బయ్య ప్రమీలమ్మ నీతమ్మ రమాదేవి మెడికల్ రెప్స్ యూనియన్ నాయకులు జెకె సునీల్ రెడ్డి హెచ్ రెడ్డయ్య పాల్గొన్నారు.

# టిప్పర్ బోల్తా .. డ్రైవర్ మృతి



కడప-పులివెందుల ప్రధాన రహదారి లో పెండ్లిమర్రి మండలంలోని గుర్రాల చింతల పల్లె వద్ద మంగళవారం రాత్రి అదుపు తప్పి మినీ టిప్పర్ బోల్తా పడింది. వేముల నుండి కడపకు ముగ్గురాయి లోడు వెళ్తూ ఈ ప్రమా దం జరిగింది. ఈ ప్రమాదంలో వేములకు చెందిన టిప్పర్ డ్రైవర్ మోహన్ గంగాధర్ (20) అనే వ్యక్తి , టిప్పర్ క్యాబిన్లో ఇరుక్కుపోయి అక్కడికక్కడే మృతిచెందగా, క్లీనర్ కిరణ్ గాయపడ్డాడు.

# కామనూరులో ప్రధాన మంత్రి మాతృత్వ అభియాన్ కార్యక్రమం



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ స్థానిక మండలంలోని కామనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్ జ్యోతి స్త్రీల వ్యాధి నిపుణురాలు ప్రొద్దుటూరు జ్యోతి హాస్పిటల్ ఆధ్వర్యంలో జరిగిన ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో 28 మంది గర్భిణీ స్త్రీలను స్క్రీనింగ్ చేశారు. గర్భ వతులలో బిడ్డ గుండె చప్పుడు బిడ్డ ఎదుగుదల బిడ్డ పొజిషన్ ఎలా ఉన్నది తెలుసుకోవడం కోసం కొత్తగా వచ్చిన స్కానింగ్ మిషన్ ద్వారా ఉపయోగించి తెలుసు కోవడం జరిగింది. వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ గర్భవతులు క్రమం తప్పకుండ వైద్య పరీక్షలు చేసుకోవాలి సంపూర్ణ పౌష్టికా హారం తీసుకోవాలి ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పు సురక్షితం అని ఆరోగ్య సిబ్బంది సలహా సూచనలు పాటించాలి అని గర్భవతుల వైద్య పరీక్షల కోసం తల్లీ బిడ్డ ఎక్స్‌ప్రెస్ ను ఉపయోగించుకోండి అని తెలిపారు. ఈ కార్యక్రమం లో సిహెచ్ ఓ కృష్ణమ్మ సూపర్వైజర్స్ చంద్రకళ బి ఏ వర ప్రసాద్ సీ హె చ్ ఓ లు అంజలి సంధ్య ఫార్మసీ ఆఫీసర్ శ్రీధర్ స్టాఫ్ నర్స్ లక్ష్మణ్ స్వామి ల్యాబ్ టెక్నీషియన్ ప్రసాద్ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చిత్రపటాలు అందజేత



బి.కొత్తకోట, మేజర్ న్యూస్ : బి. కొత్తకోట మండలం బడికా యలపల్లి గ్రామపంచా యతీలో బుధవారం మండల టీడీపీ, జన సేన పార్టీ నాయకులు సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ తో పాటు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ,ల చిత్రపటాలను అధికారులకు అందజేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడడంతో ప్రభుత్వ కార్యాలయాల్లో సీఎం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ల చిత్రపటాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు అందడంతో ఈ క్రమంలో వారి చిత్రపటాలను అందజేసినట్లు టిడిపి, జనసేన పార్టీ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి, వాల్మీకి సేవాదళ్ నియోజకవర్గ సభ్యులు తెట్టు మారప్ప, పాలచంద్ర, మధు, నెలవంక సురేష్, హరీష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కక్ష సాధింపు చర్యలు వద్దు

### అభివృద్ధి, సంక్షేమంతో ముందుకెళ్దాం



వాల్మీకిపురం, మేజర్ న్యూస్ గ్రామాల్లో కక్ష సాధింపు చర్యలు వద్దని, అభివృద్ధి సంక్షేమంతో ముందుకు వెళ్దామని నియోజకవర్గ తెదేపా నాయకులు, మార్కెట్ కమి టీ మాజీ చైర్మన్ కంభం నిరంజన్ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక మార్కెట్ కమిటీ సమావేశ భవనంలో పీలేరు నియోజకవర్గ తెదేపా నాయకులు కృష్ణారెడ్డి, నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షుడు సయ్యద్ బాషా, రాజేంద్ర చారి, చంద్రమౌళి, పీవీ తదితర నాయకులతో కలిసి ఆయన తెదేపా కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు, నాయకులను ఉద్దే శించి ఆయన మాట్లాడుతూ రాబోవు ఐదేళ్లలో ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకుం దామని, వాల్మీకిపురంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పథకాలను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. తెదేపాకు ఘన విజయాన్ని తెచ్చి పెట్టిన నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు తాము అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వర్మ, తెదేపా నాయకులు గాంధీ పేట రమణ, ఆనంద్, రెడ్డి, మురళి, రమేష్, సైదు, యూసఫ్, చాను, సాదిక్, రియాజ్, మెకానిక్ చాను, కలందర్, టమోటా రామచంద్ర, మురళి, వాయల పాడు రెడ్డప్ప, ఆదినారాయణ, రెడ్డి రామ్, డిష్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి



వాల్మీకిపురం,మేజర్ న్యూస్ తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతూ వాల్మీకిపురం ఐసిడిఎస్ పరిధిలోని వాల్మీకిపురం, గుర్రంకొండ, కలకడ, కలికిరి మండలాలకు చెందిన అంగన్వాడీలు బుధవారం స్థానిక సిడిపిఓ కార్యాలయం ఎదుట మూకుమ్మడిగా ధర్నా నిర్వహించిన అనంతరం సిడిపిఓ భారతికి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భం గా అంగన్వాడీల నాయకురాలు మాట్లాడుతూ ఐసిడిఎస్ లను బలోపేతం చేయడంతో పాటు అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అంగన్వాడీలను వేధింపులకు గురి చేస్తున్న వారిపైచర్యలు తీసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో అంగన్వాడీల సంఘం అధ్యక్షురాలు భూ కైలేస్వరి, ప్రధాన కార్యదర్శి అమ్మాజీ,చంద్రావతి, నజీ మున్నీసా, సంపూర్ణ, దేవసేన, శ్రావణి, గుల్జాం, గాయత్రి,సురేఖ, వసుంధర, లక్ష్మీ నరసమ్మ పాల్గొన్నారు.

# యస్. కె విద్యాసంస్థ 6వ వార్షికోత్సవం



కలసపాడు మేజర్ న్యూస్ : కలసపాడు యస్. కె విద్యాసంస్థ 6వ వార్షికోత్సవ సందర్భంగా నిర్వహించిన సైన్స్ అండ్ టెక్నాలజీ ఫేర్ ప్రదర్శనలో విజేతలైన విద్యార్థులకు యస్. కె చైర్మన్ అఫ్రోజ్ బాషా షేక్ బహుమతులను అందించి, విద్యార్థులతో ముఖాముఖీ కార్యక్రమంలో సమాజంలో సైన్స్ టెక్నాలజీ ప్రాముఖ్యత నేటి ప్రపంచంలో కీలకపాత్ర పోషిస్తున్నాయని, విద్యార్థులు ప్రాథమిక విద్యలోనె దీనిగురించి ఆసక్తి చూపించాలని నిర్దేశించినారు. కార్యక్రమంలో సి.ఏ.ఓ షేక్‌ఖాద్రి, బాషు, విజ్ఞానశాస్త్ర ఉపాధ్యాయులు ఎం. రాజా రెడ్డి, పాఠశాల విభాగ ఉపాధ్యాయులు, కళాశాల విభాగ అధ్యాపక బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆయకట్టు రైతులు తీరువ చెల్లించాలి

### బహుద ప్రాజెకును పరిశీలించిన ఆర్డీఓ హరిప్రసాద్



నిమ్మనపల్లె మేజర్ న్యూస్ : నిమ్మనపల్లె బహుద ప్రాజెక్టు కింద పంటలు సాగు చేస్తున్న ఆయకట్టు రైతులు తీరువా చెల్లించాలని మదనపల్లె ఆర్డీఓ హరిప్రసాద్ తెలిపారు. నిమ్మనపల్లె మండలం, ముస్టూరు, వలసపల్లి గ్రామంలో నిర్మించిన బహుద ప్రాజెక్టు ను బుధవారం ఆర్డీఓ ఇరిగేషన్ అధికారులతో కలసి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ కరువు ప్రాంతంలోని అతిపెద్ద ప్రాజెక్టు బాహుదా ప్రాజెక్టు అన్నారు. నిమ్మనపల్లి, వాల్మీకిపురం మండలాల పరిధిలో సుమారు నాలుగు టిఎంసీలకు పైగా నీటి సామర్థ్యం కలిగి మూడు వేల ఎకరాల పంటల సాగుకు అను కూలంగా ఉందన్నారు. ప్రస్తుతం బహుదలో నీటి శాతం తక్కువ ఉండడంతో రాబోయే రోజుల్లో వర్షాలు కురుస్తుండడంతో నిండిన వెంటనే రైతులందరూ కలిసి పంటలు సాగు చేసుకోవాలన్నారు. ఆయకట్టు రైతులు పంటలు సాగు చేసుకుని తీరువా చెల్లించడం మరచి పోవద్దన్నారు. అధికారులు ప్రాజెక్టు మెయింటె నెన్స్‌కు ఉపయోగ పడేలా సహకరించాలన్నారు. ఆర్డీఓ వెంట నిమ్మనపల్లె తహశీల్దార్ ఆర్ బాలాజీరావు, ఇరిగేషన్ ఏఈ శ్రీహరి రెడ్డి, ఆర్ఐ రాంప్రసాద్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# పాత రుచులతోనే ఆరోగ్యం



పులివెందుల మేజర్ న్యూస్ : ఆహారపు విధానంలో పూర్వపు పద్ధతులతో పాత రుచుల సమ్మే ళనంతో ఆర్గానిక్ పదార్థాలతో ఆహారాన్ని అందించే చర్యలో భాగంగా పులివెందులలో బుధ వారం మిల్లెట్స్ హోటల్ ప్రారం భించారు. ఈ సందర్భంగా హోటల్ నిర్వా హకులు మాట్లాడుతూ మానవ సాంకేతికత రోజురోజుకు అభివృద్ధి చెందుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో మనుషులు కూడా యాంత్రికంగా తయారై జంక్ ఫుడ్ పదార్థా లతో అనారోగ్యం బారిన పడుతున్నారని వాటి నివారణ చర్యల్లో భాగంగా పులివెందుల ప్రజలకు ఆర్గానిక్ పద్ధతిలో పండించే చిరు ధాన్యాలతో రుచితో పాటు శుచి శుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ సిరిధాన్యాలతో పాత రుచులను అందించి ప్రజల ఆదారాభిమానాలు పొందుతామన్నారు.